RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 11, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 12 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## ‘బ్రహ్మోస్‘పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...!




ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం

శబ్దం కంటే వేగంగా (మాక్ 2.8 నుంచి 3 మధ్య వేగంతో) ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు

## శాంతి చర్చల వేళ చైనాపై అమెరికా సంచలన ఆరోపణ!

డ్రాగన్ కంట్రీ ఇరాన్‌కు రహస్యంగా విమాన విధ్వంసక క్షిపణులను సరఫరా చేస్తోందని ఆరోపణ



అమెరికా నిఘా వర్గాల ప్రకారం.. చైనా నుంచి ఇరాన్‌కు మ్యాన్‌ప్యాడ్స్ అందుతున్నాయి

ఒకవేళ యుద్ధం మళ్లీ మొదలైతే ఈ క్షిపణులు అమెరికా విమానాలకు పెను ముప్పుగా మారతాయని ఆందోళన

## ప్లాన్ బీ లేదు.. ఇరాన్‌తో చర్చలకు ముందు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



ఇరాన్ సైనిక శక్తిని తాము పూర్తిగా దెబ్బతీశామని, అందుకే ప్లాన్ బీ అవసరం లేదని ఆయన ధీమా వ్యక్తం

పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలికే లక్ష్యంతో అమెరికా, ఇరాన్ మధ్య ఉన్నతస్థాయి చర్చలు

“వారు మాతో ఆడుకోవాలని ప్రయత్నిస్తే, మా చర్చల బృందం అంత సుముఖంగా ఉండదు“ అని స్పష్టం



## జగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సమాధానమిస్తుంది: సీఎం చంద్రబాబు

అమరావతి: పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు. పార్టీ నాయకుల శిక్షణ తరగతుల్లో సీఎం స్వయంగా పాల్గొన్నారు. అనంతరం మీడియాతో కొద్దిసేపు ముచ్చటించారు. “జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుంది” అని సీఎం స్పష్టం చేశారు



## రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు: కేటీఆర్

- అధికారం ఎవరికీ శాశ్వతం కాదు
- అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని
- ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయం
- మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నారు

హైదరాబాద్: తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని మిగతా.. 2లో

## అందమైన ముసుగులో చేస్తున్న మోసం

### వారిని ఎలా గెంటేశారో అందరికీ తెలుసు

- ★ బీజేపీ పెడుతున్న ఈ మెలికల్లో వారి రాజకీయ స్వార్థం దాగుంది
- ★ లోక్‌సభ సీట్ల పెంపుతో రాష్ట్రాల మధ్య వివక్ష అంతరాలు పెరుగుతాయి
- ★ ఈ బిల్లును అడ్డుకోవాల్సి వస్తే నేను కాదు ప్రజలే తిరగబడతారు
- ★ అప్పుడు బండి, కిషన్‌రెడ్డిలకు చప్రాసీ పదవి కూడా దొరకదు




హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు అవమానం జరిగిందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ‘గతంలో బీఆర్ఎస్‌లో సీనియర్లుగా ఉన్న ఆలె నరేంద్ర, దేశిని చిన్న మల్లయ్య, ఈటల రాజేందర్, విజయశాంతి లాంటి మిగతా.. 2లో



## బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం: కల్వకుంట్ల కవిత

- కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తాం
- పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై చర్చ
- స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తా
- కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదు

## మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనం

- బెంగాల్ ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదు
- బీజేపీ వస్తే టీఎంసీ 15 ఏళ్ల అవినీతిపై శ్వేతపత్రం
- చొరబాటుదారులు, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు
- బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాందోళనలు సృష్టిస్తోంది



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో తన ప్రచార సభలకు వస్తున్న జనాన్ని, వారి ఉత్సాహాన్ని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు మిగతా.. 2లో

## హార్మూజ్‌లో కొత్త చిక్కు

: సీమైన్స్ ఎక్కడెక్కడ ఉన్నాయో.. ఇరాన్‌కు తెలియదట!

పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రపంచం హార్మూజ్ జలసంధి పేరు తలవని రోజు లేదు

ఆ జలమార్గంలో వాటిని ఏర్పాటుచేసిన ఆ దేశానికే ఇప్పుడు అవి ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియదట..!




ఇరాన్ వాటిని చెల్లాచెదురుగా పరిచిందని, వాటిని ఉంచిన స్థానాలను రికార్డు చేసిందో లేదో, తెలియని పరిస్థితి నెలకొందని అమెరికా అధికారులను ఉటంకిస్తూ మిగతా.. 2లో



## పార్లమెంటు ప్రాంగణంలో అరుదైన దృశ్యం..

- మోదీ, రాహుల్ గాంధీ సంభాషణ..!
- దేశ రాజకీయాల్లో ఉప్పు-నిప్పులా ఉండే ప్రధానమంత్రి మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- పార్లమెంట్ ప్రాంగణంలో ఒకరినొకరు పలకరించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి
- ప్రధాని ఏదో అడుగుతుండగా రాహుల్ దానికి సమాధానం

# పాజిటివ్ పాలిటిక్స్ చేస్తూ పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి

### ‘జు3‘ (ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) అనే ప్రత్యేక కార్యక్రమం

- ★ గతంలో కంటే టీడీపీ ఓటు బ్యాంకు పెరగాలి
- ★ క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా ప్రతి కార్యకర్త పనిచేయాలి
- ★ ‘క్లీన్ అండ్ గ్రీన్, క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్న మనం, క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం
- ★ టీడీపీ కార్యాలయంలో శిక్షణా తరగతులు... క్రమం తప్పకుండా హాజరవుతున్న చంద్రబాబు
- ★ గతానుభవాలు, ప్రస్తుత ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను వారికి వివరిస్తున్నారు



అమరావతి: ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, వారిలో నూతనోత్సాహం నింపుతున్నారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ఆయన క్రమం తప్పకుండా హాజరవుతూ పార్టీ శ్రేణులకు ఆదర్శంగా మిగతా.. 2లో




## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

- జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు
- సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు
- సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటన
- తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం



## జగన్ పేరులో ‘గన్‘ ఉంది, వైఎస్ అవినాశ్ రెడ్డి పేరులో ‘వినాశనం‘ ఉంది

- “ఎంతసేపు గన్నులు, గొడ్డళ్లేనా? నరకాలి, చంపాలి, నాశనం చేయాలనే ఆలోచిస్తారా?
- పులివెందులకు ‘అవి గొడ్డలి‘ అని పేరు పెట్టండి: షర్మిల సెటైర్
- జగన్ ప్రతిపాదించిన ‘మావిగన్‘ ఆలోచనను పూర్తిగా అపహాస్యం చేసిన షర్మిల

# 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...!

ఢిల్లీ: ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భారత్ ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా, దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడును ఎదుర్కొనేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. ఇందులో భాగంగా, భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని సమకూర్చుకోవడంపై అమిత ఆసక్తి కనబరుస్తున్నాయి. ఫిలిప్పీన్స్ తర్వాత తాజాగా ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం. భారత్... ఆగ్నేయాసియాను బ్రహ్మోస్ క్షిపణికి కీలక మార్కెట్‌గా పరిగణిస్తోంది. శబ్దం కంటే వేగంగా (మాక్ 2.8 నుంచి 3 మధ్య వేగంతో) ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇది నిరూపితమైంది. సుమారు 400 కిలోమీటర్ల పరిధి కలిగిన బ్రహ్మోస్‌ను భూమి, సముద్రం, గాలి, జలాంతర్గాముల వివిధ ఉపరితలాల నుంచి ప్రయోగించవచ్చు. ఈ ప్రత్యేకతల కారణంగా, చైనా నౌకాదళ దూకుడును నిలువరించేందుకు ఇది సరైన ఆయుధమని ఆగ్నేయాసియా దేశాలు భావిస్తున్నాయి. ఈ మేరకు 'ఇండియా నరేటివ్' తన కథనంలో వివరాలను వెల్లడించింది. ఇండియా నరేటివ్ నివేదిక ప్రకారం, దక్షిణ చైనా సముద్ర తీర దేశాలైన వియత్నాం, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా వంటివి తమ నిరోధక సామర్థ్యాలను (ాాత్అ-ాాఎఎవం/ాతీము ణవఅఖుశ్రీ -ాా2/ాాణ) పెంచుకోవడంపై దృష్టి సారించాయి. చైనా ఇప్పటికే శక్తివంతమైన ాా2/ాాణ వ్యవస్థలను అభివృద్ధి చేయగా, బ్రహ్మోస్ వంటి క్షిపణులతో చిన్న దేశాలు కూడా అదే తరహా వ్యూహాన్ని అనుసరించి తమ సముద్ర జలాలను కాపాడుకోగలవని నివేదిక పేర్కొంది. ఇదే సమయంలో, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా తన క్షిపణి, నౌకాదళ వనరులను ఇండో-పసిఫిక్ నుంచి తరలిస్తోంది. దీంతో చైనా దూకుడును ఎదుర్కోవడంలో అమెరికా ఇచ్చే భద్రతా హామీలపై ఆగ్నేయాసియా దేశాల్లో అపనమ్మకం పెరుగుతోంది. అమెరికా 2025 జాతీయ భద్రతా వ్యూహంలో కూడా ఈ ప్రాంతానికి ప్రాధాన్యత తగ్గించడం వారి ఆందోళనలను మరింత పెంచింది. ఈ నేపథ్యంలో, తమ సైనిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో భాగస్వామ్యాలను విస్తరించుకుంటున్నాయి. భారత్ ఇప్పటికే 2024లో ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను అందించింది. ఇప్పుడు ఇండోనేషియాతో ఒప్పందం కుదుర్చుకుంది. వియత్నాంతో దాదాపు 700 మిలియన్ డాలర్ల ఒప్పందానికి కూడా చేరువలో ఉంది. ఈ పరిణామాలు కేవలం ఆయుధ విక్రయాలుగానే కాకుండా, విస్తృత ఇండో-పసిఫిక్ భూ-వ్యూహాత్మక క్షేత్రంలో భారత్ పోషిస్తున్న కీలక పాత్రకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## శాంతి చర్చల వేళ చైనాపై అమెరికా సంచలన ఆరోపణ!

ఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చల వేళ అమెరికా తన నిఘా వర్గాలను ఉటంకిస్తూ చైనాపై సంచలన ఆరోపణలు చేసింది. డ్రాగన్ కంట్రీ ఇరాన్‌కు రహస్యంగా విమాన విధ్వంసక క్షిపణులను సరఫరా చేస్తోందని ఆరోపించింది. ఇస్లామాబాద్ వేదికగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బృందం ఇరాన్‌తో చర్చలకు సిద్ధమవుతున్న సమయంలో ఈ ఆరోపణలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అమెరికా నిఘా వర్గాల ప్రకారం.. చైనా నుంచి ఇరాన్‌కు మ్యాన్‌ప్యాడ్స్ అందుతున్నాయి. భుజంపై నుంచి ప్రయోగించే ఈ క్షిపణులు తక్కువ ఎత్తులో ప్రయాణించే యుద్ధ విమానాలు, హెలికాప్టర్లను సులభంగా కూల్చివేయగలవు. అంతర్జాతీయంగా విమర్శలు రాకుండా ఉండేందుకు చైనా ఈ ఆయుధాలను నేరుగా కాకుండా మూడో దేశం ద్వారా ఇరాన్‌కు చేరవేస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం అమలులో ఉన్న కాల్పుల విరమణ సమయాన్ని ఇరాన్ తన ఆయుధ సంపత్తిని తిరిగి సమకూర్చుకోవడానికి ఉపయోగించుకుంటోందని అమెరికా అనుమానిస్తోంది. ఒకవేళ యుద్ధం మళ్లీ మొదలైతే ఈ క్షిపణులు అమెరికా విమానాలకు పెను ముప్పుగా మారతాయని ఆందోళన చెందుతోంది. ఈ నేపథ్యంలో 'మమ్మల్ని మోసం చేయాలని చూడొద్దు' అని జేడీ వాన్స్ ఇప్పటికే ఇరాన్‌ను గట్టిగా హెచ్చరించారు. అయితే, ఈ ఆరోపణలను చైనా ఖండించింది. తాము ఏ దేశానికీ ఆయుధాలు సరఫరా చేయడం లేదని, బాధ్యతాయుతమైన దేశంగా శాంతి చర్చలకే మద్దతిస్తామని వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ఈ తాజా పరిణామాలతో ఇస్లామాబాద్ చర్చలపై నీలినీడలు కమ్ముకున్నాయి. చైనా తన వైఖరి మార్చుకోకపోతే, వచ్చే నెలలో జరగాల్సిన ట్రంప్-జిన్‌పింగ్ భేటీపైనా దీని ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్లాన్ బీ లేదు.. ఇరాన్‌తో చర్చలకు ముందు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలికే లక్ష్యంతో అమెరికా, ఇరాన్ మధ్య ఉన్నతస్థాయి చర్చలు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో ప్రారంభమయ్యాయి. అయితే, ఈ చర్చలు విఫలమైతే తమ వద్ద ఎలాంటి ప్రత్యామ్నాయ ప్రణాళిక (ప్లాన్ బీ) లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సైనిక శక్తిని తాము పూర్తిగా దెబ్బతీశామని, అందుకే ప్లాన్ బీ అవసరం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ చర్చల కోసం ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ గాలిబాఫ్, విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరగ్చీలతో కూడిన ప్రతినిధి బృందం ఇస్లామాబాద్ చేరుకుంది. వారికి పాకిస్థాన్ మంత్రి ఇషాక్ దార్, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ స్వాగతం పలికారు. అమెరికా తరపున ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. పారిస్ నుంచి బయలుదేరే ముందు వాన్స్ ఇరాన్‌ను హెచ్చరించారు. "వారు మాతో ఆడుకోవాలని ప్రయత్నిస్తే, మా చర్చల బృందం అంత సుముఖంగా ఉండదు" అని స్పష్టం చేశారు. గత కొన్ని వారాలుగా క్షిపణి దాడులతో అట్టుడికిన గల్ఫ్ ప్రాంతంలో ప్రస్తుతం రెండు వారాల కాల్పుల విరమణ అమలవుతోంది. ఈ ప్రశాంత వాతావరణంలోనే చర్చలు జరుగుతున్నప్పటికీ, అమెరికా తన బలగాలను పశ్చిమాసియాలో మరింతగా మోహరించడం ఉద్రిక్తతలను పెంచుతోంది. చర్చలకు ముందే ఇరు దేశాలు తమ తమ డిమాండ్లతో ముందుకు వచ్చాయి. అమెరికా 15 పాయింట్ల ఫ్రేమ్‌వర్క్‌ను ప్రతిపాదించగా, ఇందులో ఇరాన్ తన వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను అప్పగించాలని, సైనిక పరిమితులను అంగీకరించాలని షరతులు విధించినట్లు సమాచారం. దీనికి ప్రతిగా ఇరాన్ 10 పాయింట్ల ప్రణాళికను పంపింది. యుద్ధ నష్టపరిహారం చెల్లించాలని, హర్మూజ్ జలసంధిపై తమ సార్వభౌమత్వాన్ని అమెరికా గుర్తించాలని కోరింది. "ఇరాన్ సైన్యం ఓడిపోయింది. వారి వద్ద కొన్ని క్షిపణులు, పరిమిత తయారీ సామర్థ్యాలు మాత్రమే ఉన్నాయి. మా సైన్యం అద్భుతంగా పని చేసింది. వారిని గట్టిగా దెబ్బతీశాం" అని ట్రంప్ విలేకరులతో అన్నారు. మరోవైపు వచ్చే వారం లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య కూడా చర్చలు జరగనుండటం ఈ ప్రాంతంలో దౌత్యపరమైన ప్రయత్నాలను సూచికగా నిలుస్తోంది.

# బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ మహిళలకు ఉప కోటా సాధించే వరకు విశ్రమించేది ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పూలే జయంతి వేడుకల సందర్భంగా బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు స్థానం కల్పించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీసీ మహిళలకు ఉప కోటా ఇవ్వకపోవడం అంటే పాలకులకు ఆ వర్గాల పట్ల గౌరవం లేదని అర్థమని, కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు. పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చా సమయంలో తాను స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తానని కవిత వెల్లడించారు. కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. మరోవైపు రాష్ట్రంలో పూలే విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తే... ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పి, ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు. కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలపై కూడా కవిత ఈ సందర్భంగా గళమెత్తారు. వారి క్రమబద్ధీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, కొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనల్లో తమ నాయకులు పాల్గొంటారని ప్రకటించారు. గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ, ఇప్పుడు వారిపై ప్రభుత్వం చర్యలకు దిగాలని చూడటం సరికాదన్నారు. పూలే చూపిన సామాజిక న్యాయం బాటలో నడుస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# జగన్ పేరులో 'గన్' ఉంది, వైఎస్ అవినాశ్ రెడ్డి పేరులో 'వినాశనం' ఉంది

అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏపీ రాజధానికి 'మావిగన్' అని పేరు పెట్టాలన్న జగన్ ప్రతిపాదనను ఆమె తీవ్రంగా ఎగతాళి చేశారు దీనికి కౌంటర్‌గా, పులివెందుల నియోజకవర్గానికి 'అవి గొడ్డలి' అని పేరు మార్చాలంటూ సంచలన సెటైర్ వేశారు. ఈ వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో పెను దుమారం రేపాయి. జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' ఆలోచనను పూర్తిగా అపహాస్యం చేసిన షర్మిల, వైసీపీ సిద్ధాంతంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఎంతసేపు గన్నులు, గొడ్డళ్లేనా? నరకాలి, చంపాలి, నాశనం చేయాలనే ఆలోచిస్తారా?" అని ఆమె ప్రశ్నించారు. జగన్ పేరులో 'గన్' ఉందని, వైఎస్ అవినాశ్ రెడ్డి పేరులో 'వినాశనం' ఉందని, వారి ఆలోచనా విధానం కూడా హింస చుట్టూనే తిరుగుతుందని ఆమె ఆరోపించారు. వివేకా హత్య కేసును పరోక్షంగా ప్రస్తావిస్తూ, "అమరావతికి మీ పేరు మీద 'మావిగన్' అని పెడితే, పులివెందులకు అవినాష్ రెడ్డి పేరు మీద 'అవి గొడ్డలి' అని పెట్టాలి" అని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రాజధాని అమరావతి కోసం ఒక్క ఇటుక కూడా పెట్టలేదని షర్మిల విమర్శించారు. అధికారంలోకి రాగానే ప్రజావేదికను కూల్చివేయడంతోనే పాలన మొదలుపెట్టారని గుర్తుచేశారు. "ఇప్పుడు అమరావతి వద్దు, మావిగన్ పెడతారట. ఈ ఐడియా అంత అద్భుతంగా ఉంటే, ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయలేదు?" అని ఆమె నిలదీశారు. 'మావిగన్'కు ఖర్చు తక్కువైతే, మరి మూడు రాజధానుల ప్రతిపాదన ఎందుకు తెరపైకి తెచ్చారని ప్రశ్నించారు. జగన్ 'మావిగన్' ప్రతిపాదనపై తమ వైఖరి ఏంటని అడుగుతున్నారని, ఎవరైనా ఓ జోక్ వింటే గట్టిగా నవ్వాలి తప్ప స్పందించాల్సిన అవసరం లేదని ఆమె కొట్టిపారేశారు. ఇదే సందర్భంలో, గతంలో నిండు సభలో వైఎస్ విజయమ్మను అవమానించినందుకు మంత్రి బొత్స సత్యనారాయణ ఎంత ఏడ్చినా తక్కువేనని కూడా షర్మిల వ్యాఖ్యానించారు.

# పాజిటివ్ పాలిటిక్స్ చేస్తూ పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి

మొదటి పేజి తరువాయి

పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అదే సమయంలో, పార్టీ శ్రేణులకు భవిష్యత్ కార్యాచరణపై స్పష్టత ఇస్తున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల ఆర్థిక స్వావలంబన కోసం 'జు3' (ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన ప్రకటించారు. పార్టీ సీనియర్ నేతల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణా శిబిరాల్లో చంద్రబాబు చాలా చురుగ్గా పాల్గొంటున్నారు. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కలిసి కాఫీ తాగుతూ, వారితో నేరుగా సంభాషిస్తున్నారు. ఈ సందర్భంగా రాజకీయ, పరిపాలన అంశాలపై తన సుదీర్ఘ అనుభవాన్ని పంచుకుంటున్నారు. గతానుభవాలు, ప్రస్తుత ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను వారికి వివరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరుపై కార్యకర్తల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "క్లీన్ అండ్ గ్రీన్, క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్న మనం, క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా ప్రతి కార్యకర్త పనిచేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేస్తూ, పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి. గతంలో కంటే టీడీపీ ఓటు బ్యాంకు పెరగాలి," అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. కార్యకర్తల ఆర్థిక బలోపేతంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సీఎం తెలిపారు. "పార్టీ నేతలు, కార్యకర్తల కోసం జు3 ప్రోగ్రాం తీసుకొస్తాం. నీతి, నిజాయతీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' కార్యక్రమం చేపడతాం" అని హామీ ఇచ్చారు. "నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచించానో, టీడీపీ కుటుంబం కోసం కూడా అదే విధంగా ఆలోచిస్తున్నాను" అని ఆయన పేర్కొనడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రత్యర్థి పార్టీల తీరును సమర్థంగా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని కూడా ఆయన దిశానిర్దేశం చేశారు.

# అందమైన ముసుగులో చేస్తున్న మోసం

మొదటి పేజి తరువాయి

ఎంతోమందికి ఏం జరిగిందో, వారిని ఎలా గెంటేశారో అందరికీ తెలుసు..' అని వ్యాఖ్యానించారు. 'నియోజకవర్గాల పెంపు అనేది అందమైన ముసుగులో చేస్తున్న మోసం. బీజేపీ పెడుతున్న ఈ మెలికల్లో వారి రాజకీయ స్వార్థం దాగుంది. గతంలో ఇలాగే హడావుడి చేసి రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చారు. రైతుల ఆందోళనతో మళ్లీ వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు ఈ బిల్లుపై సౌత్‌లో రియాక్షన్ వస్తే, బీజేపీ పాలిత చిన్న రాష్ట్రాలు సహా.. ఇతర చిన్న రాష్ట్రాలు వ్యతిరేకిస్తే కేంద్రం ఏం చేస్తుంది? ఈ బిల్లును అడ్డుకోవాల్సి వస్తే నేను కాదు ప్రజలే తిరగబడతారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపు (పునర్విభజన)తో రాష్ట్రాల మధ్య వివక్ష, అంతరాలు పెరుగుతాయని, ఫలితంగా ప్రజా ఉద్యమాలు తప్పవని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతు చట్టాల్లాగే డీలిమిటేషన్ బిల్లును కూడా వెనక్కి తీసుకోకతప్పదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర ద్రోహం చేస్తోందని అన్నారు. ఈ రాష్ట్రాలను రాజకీయంగా అణగదొక్కే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. ఇది పార్టీల సమస్య కాదని, ప్రాంతాల సమస్య అని చెప్పారు. 'ఇప్పటికే మేము తీవ్రమైన బాధతో ఉన్నాం.. గాయపడి ఉన్నాం.. మమ్మల్ని ఇంకా రెచ్చగొట్టొద్దు' అని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లను దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ అమలు చేశారు. సోనియాగాంధీ గతంలోనే మహిళా రిజర్వే షన్ బిల్లును పెట్టారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల కోసం సీట్లు పెంచాల్సిన అవసరం ఏముంది? ఇప్పుడున్న 543 లోక్‌సభ స్థానాల్లోనే 181 సీట్లను మహిళలకు కేటాయించి రిజర్వేషన్లు అమలు చేయొచ్చు కదా? కేంద్రం లీకులు ఇస్తున్న ఇతర సవరణలపై ఇండియా కూటమితో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సీడబ్ల్యూసీ సమావేశంలో నిర్ణయించాం..' అని రేవంత్ తెలిపారు. 'నియోజకవర్గాలను ఏ ప్రాతిపదికన, ఎలా పెంచాలి అనే దానిపై కనీస చర్చ లేకుండా ఎందుకింత అర్జెంటుగా? దేశంలో 50 శాతం నియోజకవర్గాల పెంపు జరిగితే ఉత్తరాదికే పూర్తి అడ్వాంటేజ్‌గా మారుతుంది. కేవలం ఉత్తరాది రాష్ట్రాలతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే దుస్థితి వస్తుంది. చిన్న రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరగడమే కాకుండా ప్రాముఖ్యత కోల్పోతాయి. చిన్న రాష్ట్రాలు మరింత చిన్నగా, పెద్ద రాష్ట్రాలు మరీ పెద్దగా మారిపోతాయి. ఆర్థిక ప్రాతిపదికన, మెరిట్ డిజబిలిటీ విధానంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పెంపు ఉండాలి. చిన్న రాష్ట్రాలు, పెద్ద రాష్ట్రాల మధ్య ఇప్పుడున్న గ్యాప్ అలాగే కొనసాగాలి. ప్రస్తుతం కేరళ, యూపీ మధ్య 60 సీట్ల తేడా ఉంది. పునర్విభజన జరిగితే అది ఏకంగా 99కి పెరుగుతుంది. ఇది ముమ్మాటికీ చిన్న రాష్ట్రాలకు ఉరితాడు లాంటిదే. భవిష్యత్తులో ఉత్తరాది సీట్లు పెరిగితే.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో చోటు దక్కించుకున్న బండి సంజయ్, కిషన్‌రెడ్డి లాంటి దక్షిణాది బీజేపీ నేతలకు కనీసం చప్రాసీ పదవి కూడా దొరకదు..' అని సీఎం అన్నారు.

# హర్మూజ్‌లో కొత్త చిక్కు

మొదటి పేజి తరువాయి

అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి

ఢిల్లీ: పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రపంచం హర్మూజ్ జలసంధి పేరు తలవని రోజు లేదు. రెండు వారాల సీజ్ ఫైర్ మొదలైనా.. ఈ జలసంధి మాత్రం ఇంకా పూర్తిగా తెరుచుకోలేదు. అదీగాక హర్మూజ్‌లో ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలంటూ ఇరానే స్వయంగా ప్రకటన చేసింది. ఈ పరిస్థితికి సీమైన్స్ కారణం. ఆ జలమార్గంలో వాటిని ఏర్పాటుచేసిన ఆ దేశానికే ఇప్పుడు అవి ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియదట..! అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. తమపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించగానే ఇరాన్ హర్మూజ్‌ను బ్లాక్ చేయడం మొదలుపెట్టింది. జలసంధిని మూసివేశామని, అందులోకి ప్రవేశించే నౌకలకు నిప్పు పెడతామమని హెచ్చరించింది. కొన్ని నౌకలపై దాడులు కూడా జరిగాయి. తన శత్రుదేశాల నౌకలను అడ్డుకునేందుకు.. చిన్న పడవలను ఉపయోగించి సీమైన్స్ పరిచింది. దీంతో రవాణా పూర్తిగా పడిపోయి.. ఇంధన ధరలు భగ్గుమన్నాయి.

ఇప్పుడు ఆ సీమైన్స్ తలనొప్పిగా మారాయి. ఇరాన్ వాటిని చెల్లాచెదురుగా పరిచిందని, వాటిని ఉంచిన స్థానాలను రికార్డు చేసిందో లేదో, తెలియని పరిస్థితి నెలకొందని అమెరికా అధికారులను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఒకవేళ రికార్డు చేసినా.. వాటికి ఉన్న పరికరాలు కొట్టుకుపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. అలాకూడా వాటిని ఉంచిన స్థానాలను గుర్తించి, తొలగించడం కష్టతరం అవుతుందని ఆ అధికారులు ఆందోళన వ్యక్తంచేశారు. వాటిని తొలగించే సామర్థ్యం కూడా దానివద్ద లేదని తెలుస్తోంది.

సీజ్‌ఫైర్ వేళ.. హర్మూజ్‌ను తెరవాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. దానికి తగ్గట్టుగా ఇరాన్ దానిని తెరవలేకపోతోంది. ప్రత్యామ్నాయ మార్గాలంటూ కొన్ని మ్యాప్‌లను విడుదల చేసింది. సాంకేతికంగా ఉన్న పరిమితులను పరిగణనలోకి తీసుకొని దానిని తెరుస్తామని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ (ాాఎఖుం ాాత్ఖుస్రప్తఎప్తఅ) ఇటీవల వెల్లడించడం కూడా సీమైన్స్ సమస్యను తెలియజేస్తోందని అధికారులు ఆ అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇక, హర్మూజ్‌ను ఇరాన్ పూర్తిగా తెరవకపోవడంపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఈ శాంతి చర్చల్లో పురోగతి ఉంటుందో, లేదో తెలియని అనిశ్చితి నెలకొంది. ఇవన్నీ కలిసి యుద్ధం ఏ రూపు దాలుస్తుందోననే ఆందోళన వ్యక్తమవుతోంది.

# మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనం

మొదటి పేజి తరువాయి



ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు చేయలేకపోయేవారమని, మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనమని అన్నారు.

బీజేపీ వస్తే టీఎంసీ 15 ఏళ్ల అవినీతిపై శ్వేతపత్రం: మోదీ హామీ

ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్‌పై మోదీ తీవ్ర విమర్శలు చేశారు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే, గత 15 ఏళ్ల టీఎంసీ పాలనలో జరిగిన అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాందోళనలు సృష్టిస్తోందని, ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా నిలిపివేయబోమని స్పష్టం చేశారు. కేవలం తృణమూల్ నేతల అవినీతి, దోపిడీ దుకాణాలను మాత్రమే మూసివేస్తామని అన్నారు. తాము అధికారంలోకి వస్తే, కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలోని తొలి కేబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం చేస్తామని మోదీ ప్రకటించారు. ఇన్నాళ్లూ ఈ పథకాన్ని అమలు చేయకుండా తృణమూల్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని, బీజేపీ ప్రభుత్వంతో ఆ రోజులు ముగిసిపోతాయని తెలిపారు.

చొరబాటుదారులు, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు

అంతేగాక కొత్త ప్రభుత్వం చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఇక్కడ స్థిరపడటానికి సహాయం చేసిన వారిని కూడా వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# పార్లమెంటు ప్రాంగణంలో అరుదైన దృశ్యం..

ఢిల్లీ: దేశ రాజకీయాల్లో ఉప్పు- నిప్పులా ఉండే ప్రధానమంత్రి మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో ఒకరినొకరు పలకరించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఈరోజు మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతిని పురస్కరించుకుని పార్లమెంట్ లోని 'ప్రేరణ స్థల్' వద్ద ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పూలే విగ్రహానికి నివాళులర్పించగా... అనంతరం ప్రధాని మోదీ, స్పీకర్ ఓం బిర్లా, రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ పార్లమెంట్ ప్రాంగణానికి చేరుకోగానే సమయానికే రాహుల్ గాంధీ అక్కడకు చేరుకున్నారు. వాహనం దిగి వచ్చిన మోదీకి రాహుల్ మర్యాదపూర్వంగా నమస్కరించారు. అనంతరం ఇద్దరూ కాసేపు పలు విషయాలపై ముచ్చటించుకున్నారు. ప్రధాని ఏదో అడుగుతుండగా రాహుల్ దానికి సమాధానం ఇస్తున్నట్లుగా ఉన్న ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో రాజకీయ వాగ్యుద్ధం నడుస్తున్న తరుణంలో, పార్లమెంట్ సాక్షిగా ఇద్దరు అగ్రనేతలు ఇలా సౌహార్దపూర్వక వాతావరణంలో మాట్లాడుకోవడం విశేషం. సభలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నప్పటికీ, దేశం గర్వించదగ్గ మహాత్ముని జయంతి వేడుకల్లో రాజకీయ విభేదాలను పక్కన పెట్టి కలిసి కనిపించడం ప్రశంసనీయం.

# జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

హైదరాబాద్: జగిత్యాలలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరోసారి నిరూపించుకోవాలని భావిస్తోంది.

# రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్... ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నప్పటికీ, అక్రమంగా చైర్మన్ పదవులను దక్కించుకోవాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు సాగలేదని అన్నారు. ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఫార్మా సిటీ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అదే భూముల్లో కొత్త నగరాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క, సీతక్క వంటి నేతలు పాదయాత్రలు చేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు అదనంగా మరో 16,000 ఎకరాలను సేకరించాలని చూడటం వెనుక రేవంత్ రెడ్డి సోదరులు, అనుచరుల ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని విమర్శించారు. ఉన్న సిటీలో దోమల నివారణ కూడా చేయలేని ప్రభుత్వం, ఫ్యూచరే లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతామంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇక నిషేధిత భూముల జాబితాను (22ూా) అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో పెద్ద ఎత్తున సెటిల్మెంట్లు జరుగుతున్నాయని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 16 లక్షల ఎకరాలుగా ఉన్న నిషేధిత భూముల సంఖ్యను ఏకంగా కోటి ఎకరాలకు పెంచి, భూ యజమానులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేస్తూ భూ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు పెచ్చుమీరాయని, హోటళ్లు, బార్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలకు అండగా ఉంటామని, నిబంధనలు అతిక్రమించి కాంగ్రెస్‌కు వత్తాసు పలికే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కాల్పుల విరమణ తర్వాత... హర్మూజ్ దాటిన భారత తొలి ఎల్పీజీ ట్యాంకర్ జగ్ విక్రమ్

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తాత్కాలికంగా చల్లారడంతో నిలిచిపోయిన నౌకా రవాణా నెమ్మదిగా సాధారణ స్థితికి వస్తోంది. ఇందులో భాగంగా భారత 'జగ్ విక్రమ్' అనే ఎల్పీజీ ట్యాంకర్ కీలకమైన హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ఈ మార్గంలో ప్రయాణించిన తొలి భారత నౌక ఇదే కావడం గమనార్హం. షిప్-ట్రాకింగ్ డేటా ప్రకారం... ఈ ట్యాంకర్ ఈరోజు మధ్యాహ్నానికి ఇది ఒమన్ సింధుశాఖలోకి ప్రవేశించి, తూర్పు దిశగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ముంబైకి చెందిన గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీ యాజమాన్యంలోని ఈ నౌక, దాదాపు 20,000 టన్నుల ఎల్పీజీని రవాణా చేస్తున్నట్లు వాణిజ్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. పశ్చిమాసియా సంక్షోభం తీవ్రస్థాయిలో ఉన్నప్పుడు హర్మూజ్ జలసంధి ప్రాంతంలో దాదాపు 28 భారత నౌకలు చిక్కుకుపోయాయి. మార్చి ఆరంభం నుంచి ఇప్పటివరకు 9 నౌకలు పర్షియన్ గల్ఫ్ నుంచి బయటపడగా, మరో 15 భారత నౌకలు ఇంకా సురక్షిత మార్గం కోసం ఎదురుచూస్తున్నాయి. ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాలో హర్మూజ్ జలసంధి అత్యంత కీలకమైంది. ఈ మార్గంలో అంతరాయం ఏర్పడితే భారత్ వంటి దిగుమతులపై ఆధారపడిన దేశాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. జగ్ విక్రమ్ ప్రయాణం ఇంధన సరఫరాపై ఆందోళనలను కొంత తగ్గించినప్పటికీ, పలు నౌకలు ఇంకా చిక్కుకొని ఉండటంతో పరిస్థితి పూర్తిగా చక్కబడలేదని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# 'దీదీ'కి మైండ్ బ్లాంక్.. బెంగాల్ బరిలో బీజేపీ బ్రహ్మాస్త్రం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమరంలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచార హోరును మరింతగా పెంచింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా విడుదల చేసిన 'సంకల్ప్ పత్ర' (మేనిఫెస్టో)ను తృణమూల్ కాంగ్రెస్ ఓటు బ్యాంకుకు గండికొట్టేలా రూపొందించారు. ముఖ్యంగా మహిళలు, యువతను ఆకర్షించడంతో పాటు, బెంగాలీ సంస్కృతిని కాపాడేలా బీజేపీ చేసిన హామీలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారాయి. బీజేపీ మేనిఫెస్టోలోని ఐదు ప్రధాన అంశాలు ఇవే..

చొరబాట్లపై ఉక్కుపాదం

అక్రమ చొరబాట్లను ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేసిన బీజేపీ.. చొరబాటుదారులను గుర్తించి, దేశం నుంచి పంపించే (డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్) విధానాన్ని అమలు చేస్తామని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)ని తీసుకువస్తామని, అలాగే లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్‌లను అరికట్టేందుకు కఠిన చట్టాలు రూపొందిస్తామని హామీ ఇచ్చింది.

మహిళలకు పెద్ద పీట

మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు భారీ నజరానాలు ప్రకటించింది. టీఎంసీ ప్రభుత్వం ఇస్తున్న 'లక్ష్మీర్ భండార్' సాయం కంటే దాదాపు రెట్టింపుగా ప్రతి మహిళకు నెలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగాలు, పోలీసు శాఖలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు, 75 లక్షల మందిని 'లఖ్‌పతి దీదీ'లుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేసింది.

యువతకు ఉపాధి

నిరుద్యోగ సమస్యపై ప్రధానంగా ఫోకస్ పెట్టిన కమలనాథులు.. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 భృతి ఇస్తామని ప్రకటించారు. రాబోయే ఐదేళ్లలో కోటి కొత్త ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు 5 లక్షల మంది యువతకు చెరో రూ.10 లక్షల ఆర్థిక సాయం (సగం గ్రాంట్, సగం వడ్డీ లేని రుణం) అందించనున్నామని తెలిపారు.

తమను బయటి వ్యక్తులుగా ముద్రవేస్తున్న టీఎంసీ వాదనను తిప్పికొడుతూ.. బెంగాలీ ఆత్మగౌరవాన్ని కాపాడతామని బీజేపీ స్పష్టం చేసింది. ఇందులో భాగంగా వందేమాతరం మ్యూజియం, ఠాగూర్ కల్చరల్ సెంటర్ల ఏర్పాటుతో పాటు అన్ని శక్తిపీఠాలను కలుపుతూ ప్రత్యేక సర్క్యూట్ అభివృద్ధి చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది.

మౌలిక సదుపాయాల అభివృద్ధి

రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ.. తాజ్‌పూర్, కుల్పిలో ఆధునిక డీప్-సీ పోర్టులను నిర్మిస్తామని బీజేపీ తెలిపింది. సుందర్‌బన్స్ నుండి డార్జిలింగ్ వరకు నేరుగా జాతీయ రహదారితో పాటు, ఉత్తర బెంగాల్‌లో నాలుగు కొత్త నగరాల నిర్మాణాన్ని తమ 'సంకల్ప్ పత్ర'లో ప్రముఖంగా పొందుపరిచింది.

## గోధుమగూడలో అనుమానాస్పదంగా
# సర్పంచ్ పొలంలోని జొన్న పంట దగ్ధం




వికారాబాద్ 10 ఏప్రిల్ నేటి శుభోదయ::వికారాబాద్ జిల్లాలోని గోధుమగూడ గ్రామంలో అనుమానాస్పదంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుని సర్పంచ్ ఏ. మహిపాల్ రెడ్డి యెక్క పొలంలోని జొన్న పంట దాదాపు రెండున్నర ఎకరాలు దగ్ధమైంది. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. గురువారం ఉదయం గ్రామానికి సమీపంలో ఉన్న సర్వే నంబర్ 68లో అగ్ని ప్రమాదం జరిగినట్లు స్థానికులు గుర్తించారు. పొలంలో పెంచిన జొన్న పంట ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కొద్ది సమయంలోనే విస్తృతంగా వ్యాపించిందని చెబుతున్నారు. అగ్ని ఎలా చెలరేగిందన్న దానిపై స్పష్టత లేకపోవడంతో ఘటన అనుమానాస్పదంగా మారింది. గ్రామస్థుల సమాచారం మేరకు, మంటలు కనిపించగానే స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని అగ్నిని అదుపు చేసే ప్రయత్నాలు చేశారు. అయితే అప్పటికే పెద్ద మొత్తంలో పంట కాలిపోయినట్లు తెలుస్తోంది. పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతుకు గణనీయమైన ఆర్థిక నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఈ ఘటనపై పూర్తి స్థాయి కారణాలు తెలియరాలేదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, నిర్లక్ష్యంగా పడేసిన బీడీలు లేదా ఇతర కారణాల వల్ల అగ్ని చెలరేగి ఉండవచ్చని గ్రామస్థులు అనుమానిస్తున్నారు. అయితే అసలు కారణం పై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. పంట నష్టం జరిగిన నేపథ్యంలో సంబంధిత అధికారులు ఘటనపై విచారణ చేపట్టి బాధిత రైతుకు తగిన పరిహారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సంఘటనతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.



## ప్రతి కుటుంబానికి అండగా ఉంటా అంబేద్కర్
# సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్

**బూర్గుల పెంటమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నగరం గ్రామంలో.. బూర్గుల పెంటమ్మ అనారోగ్య కారణాలవల్ల అకాల మరణం జరిగింది 8వ వార్డు సభ్యులు రానమ్మ యేసురత్నం కుమారుడు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్, వెంటనే స్పందించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అలాగే ఎలాంటి సమస్య ఉన్న నేను ఉన్నాను అంటూ కుటుంబ సభ్యులకు భరోసా అనే ఇవ్వడం జరిగింది గ్రామంలో ఎవరికీ ఎలాంటి సమస్యలు వచ్చినా.. నా దృష్టికి వచ్చినట్లయితే వెంటనే వారి కుటుంబాలకు నా వంతు సహకారం అందజేస్తానని.. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్ తెలియజేశారు

## వేప చెట్లను కాపాడండి ప్రకృతిని పరిరక్షించండి

**వేప చెట్లను ప్రభావితం చేస్తున్న డై బ్యాక్ వ్యాధి తక్షణ చర్యలకు విజ్ఞప్తి.**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 10:)తెలుగు రాష్ట్రాలలో వేప చెట్లకు "డై బ్యాక్" వ్యాధి వేగంగా వ్యాపిస్తూ ఆందోళన కలిగిస్తోంది. అనేక ప్రాంతాల్లో వేప చెట్లు కొమ్మల చివర నుంచి మాడిపోతూ పూర్తిగా ఎండిపోతున్న ఘటనలు పెరుగుతున్నాయి. సర్వరోగ నివారిణిగా పేరుగాంచిన వేప చెట్టుకే వ్యాధి సోకడం పర్యావరణ పరిరక్షణకు పెద్ద సవాల్‌గా మారింది. వేప చెట్టు ఔషధ గుణాలు కలిగి ప్రజల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుంది. అయితే ప్రస్తుతం ఈ చెట్లపై వ్యాధి ప్రభావం పెరుగుతుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని స్థానికులు చెబుతున్నారు. వ్యాధి లక్షణాలు:కొమ్మల చివర నుంచి ఎండిపోవడం ఆకులు పసుపు రంగులోకి మారి రాలిపోవడం చెట్టు క్రమంగా పూర్తిగా మాడిపోవడం తీసుకోవాల్సిన చర్యలు:వ్యాధి సోకిన కొమ్మలను వెంటనే తొలగించడం,చెట్టు చుట్టూ శుభ్రత పాటించడం,నిపుణుల సూచనల మేరకు ఫంగిసైడ్స్ పిచికారీ చేయడం అటవీ మరియు వ్యవసాయ శాఖల ద్వారా పర్యవేక్షణ పెంచడం అటవీ శాఖ,వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి వేప చెట్ల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సరైన సమయంలో చర్యలు తీసుకోకపోతే వేప చెట్ల ఉనికి ప్రమాదంలో పడే అవకాశం ఉంది. వేప చెట్లను కాపాడండిడ ప్రకృతిని పరిరక్షించండి

## స్త్రీ ఔనత్యాన్ని గౌరవించిన వ్యక్తి పూలే = చిక్కిరి శ్రీకాంత్



(టిఎస్ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్:

( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. (టిఎస్ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... భారతదేశంలో సామాజిక మార్పు దిశగా మహోన్నత పోరాటానికి నాంది పలికిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, అణచివేతలపై గళమెత్తి, సమాన హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడిగా పూలే చిరస్మరణీయులు.

పూలే విద్యనే సమాజ అభివృద్ధికి మూలమని నమ్మి, వెనుకబడిన వర్గాలు, మహిళలకు విద్య అందించేందుకు విప్లవాత్మక చర్యలు చేపట్టారు. 1848లో పుణేలో తన సహచరి సావిత్రిబాయి పూలేతో కలిసి దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. ఆ కాలంలో మహిళా విద్యపై ఉన్న అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొంటూ, సమాజంలో కొత్త దారిని చూపించారు.

అంతేకాకుండా, కుల వివక్షను నిర్మూలించేందుకు "సత్యశోధక సమాజ్"ను స్థాపించి, సమానత్వం, న్యాయం కోసం పోరాడారు. రైతుల సమస్యలు, దళితుల హక్కులు వంటి అనేక అంశాలపై తన ఆలోచనలు, రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు. నేటి సమాజంలో కూడా పూలే ఆలోచనలు అత్యంత ప్రాసంగికంగా నిలుస్తున్నాయి. సమాన హక్కులు, విద్యా ప్రాధాన్యత, మానవ విలువలు వంటి అంశాలను ఆచరణలో పెట్టడం ద్వారా మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. యువత పూలే ఆశయాలను అనుసరించి ముందుకు సాగితే సమాజం మరింత సమానత్వంతో అభివృద్ధి చెందుతుంది. మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ, సమానత్వ సమాజ నిర్మాణానికి కట్టుబడదాం. అంటూ తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే
# ఆశయాలు సాధించాలి కాకి ఈశ్వర్ ముదిరాజ్



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 11:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం పోలీస్ స్టేషన్ పక్కన అంబేద్కర్ చౌరస్తా సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే గారి ఆశయాలు సాధన ప్రతి ఒక్క రు కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్. మహేశ్వరం పట్టణ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్. తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరు రాజు. గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్. మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్.స్వర్ణగంటి సుభాష్. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్. పేయ్యల దేవేందర్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా స్పెషల్ మీడియా కన్వీనర్ రాకేష్ ముదిరాజ్. గ్రామ యూత్ అధ్యక్షులు ఆకాష్ .మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గదగుటి జంగయ్య ముదిరాజ్. ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్. గోల్కొండ సర్వయ్య. గదగుటి మహేందర్ ముదిరాజ్రమేష్ ముదిరాజ్. మునావత్ రవి నాయక్. బిచ్చ నాయక్. సేవియా నాయక్. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## కస్తూర్బా గాంధీ గారి ఆశయాలు సాధించాలి షేక్ హాజీ బాబా

**మహేశ్వరం మండలం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల్ అధ్యక్షులు షేక్ హాజీ బాబా**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 11:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరయోధురాలు మహాత్మా గాంధీ సతీమణి కస్తూర్బా గాంధీ 157 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిస్తున్నామన్నారు కస్తూరిబాయి మఖంజీ కపాడియా 1869 ఏప్రిల్ 11 పోర్‌బందర్, పోర్‌బందర్ రాష్ట్రం, కతియావార్ ఏజెన్సీ, బొంబాయి రాజ్యం, బ్రిటిష్ ఇండియా (ప్రస్తుతం గుజరాత్, భారతదేశం ) జన్మించారు. భారత రాజకీయ కార్యకర్త, మహాత్మా గాంధీకి సతీమణి ఆమె తన భర్త ప్రోత్సాహంతో, కుమారునితో పాటు భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నది. ఆమె 62 సంవత్సరాల పాటు గాంధీతో కలసి జీవించింది. దక్షిణాఫ్రికా ప్రవాస భారతీయుల జీవన పోరాటంలోనూ, భారత స్వాతంత్ర్యోద్యమంలోనూ పాల్గొని నిర్బంధాలను కలిసి ఎదుర్కొన్నది. కస్తూర్బాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## "సమానత్వ సమాజ నిర్మాణానికి పూలే మార్గమే దారి"

**: టీఎన్జీవోస్ నాయకులు**

**- యూనియన్ ఆఫీస్ లో ఘనంగా జయంతి వేడుకలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయం ఖమ్మం నందు వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలే ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే కుల వివక్ష, సామాజిక అసమానతలపై అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని తెలిపారు. సమాజంలో సమానత్వం, విద్యా హక్కు ప్రతి ఒక్కరికీ అందేలా ఆయన చేసిన కృషి విశిష్టమని అన్నారు. ముఖ్యంగా మహిళా విద్యకు ఆయన చేసిన సేవలు భారతదేశంలో సామాజిక మార్పుకు పునాది వేశాయని పేర్కొన్నారు. పూలే ఆశయాలను నేటి తరానికి చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,యువత పూలే జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఒక ఉద్యమం అని, ఆయన సిద్ధాంతాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, సామాజిక న్యాయం సాధనలో పూలే ఆలోచనలు ఎంతో ఆచరణీయం అని వివరించారు. ప్రస్తుత కాలంలో కూడా కుల వివక్ష, అసమానతలు కొనసాగుతున్న నేపథ్యంలో, పూలే ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన సామాజిక మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజర్ సెక్రెటరీ జెడ్.ఎస్. జైపాల్, టీఎన్జీవోస్ యూనియన్ జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, పబ్లిసిటీ సెక్రటరీ యరామల్ల శ్రీనివాస్, నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర చారి, రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షులు యం.వీరన్న, రూరల్ యూనిట్ అధ్యక్షులు షేక్ సైదులు,టీఎన్జీవోస్ ఈసి మెంబర్, ఎన్.విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, మెడికల్ ఫోరం అధ్యక్షులు సిహెచ్. సైదులు, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజ్ కుమార్, పంచాయతీ సెక్రటరీల ఫోరం అధ్యక్షులు ఫజల్, కార్యదర్శి వినోద్ , టీఎన్జీవోస్ నగర నాయకులు విజయ్, జీ.వెంకటేశ్వర్లు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దేశ రైతాంగ సమస్యలు పరిష్కారం లో
# ఏఐకేఎస్ ది విశిష్ట స్థానం

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



వైరా, నేటి శుభోదయ ::: దేశం లో రైతాంగ సమస్యలు పరిష్కారం లో అఖిల భారత కిసాన్ సభ ఎఐకేఎస్ ది విశిష్ట స్థానం అని అఖిల భారత కిసాన్ సభ జాతీయ కమిటీ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శనివారం వైరా మండలం గోల్లెన్ పాడ్ లో తెలంగాణ రైతు సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత కిసాన్ సభ 91 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం సినీయర్ నాయకులు నల్లమోతు వెంకటనారాయణ ఎఐకేఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వెంపటి రాజా అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు మాట్లాడుతూ గడిచిన 90 సంవత్సరాల్లో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భూసంవ్యవస్థ రద్దుకు సామాజిక అలసివేతలకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం , బెంగాల్ తెబాగా రైతాంగ ఉద్యమాలు లాంటి అనేక పోరాటాలను నిర్వహించ ఘనమైన చరిత్ర ఉందని అన్నారు, స్వామి సజానంద సరస్వతి , ఎన్ జి రంగా తొలి అధ్యక్ష, కార్యదర్శులు గా ఎన్నికై దేశవ్యాప్తంగా రైతు ఉద్యమం విస్తరించింది అని నేటి పాలకులు అనుసరిస్తున్న అమెరికా, బ్రిటిష్ అనుకూల వ్యవసాయ విధానాలు ను ఓడించాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు వెంపటి రాజా, ఆళ్ళ శ్రీనివాస్, నల్లమోతు వెంకటనారాయణ, అమరనేని వెంకటేశ్వరరావు, కోణెతన ధర్మారావు, చంద్ర ప్రసాద్, చంద్ర రాము, చంద్ర వెంకట్రావు, అమరనేని సాంబశివరావు,ఆళ్ళ రాంబాబు, గ్రామ సర్పంచ్ ఆళ్ళ వెంకట్రావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భారత సమ సమాజ దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉద్యోగుల సంఘ నేతలు**



కరీంనగర్, నేటి శుభోదయ ::: వర్ణ వివక్షకు వ్యతిరేకంగా జీవితకాలం పోరాడిన సామాజిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఓబిసి ఉద్యోగుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు కొండపలకల వేణుమాధవ్, ప్రాంతీయ కార్యదర్శి ఆలేటి రమేష్ కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శనివారం బ్యాంక్ రీజనల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు పూలేకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మ పూలే జాతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాజంలో వేళ్లూనుకుపోయిన వర్ణ, కుల, లింగ వివక్షను రూపుమాపి,అందరికీ సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా పూలే అన్నారు. సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమౌతుందని భావించిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఎల్లకాలం ఆచరణీయమైనవని తెలిపారు. తన భార్య సావిత్రీబాయి పూలేకు చదువు నేర్పించి, చదువు నిరాకరించబడిన మహిళలకు విద్య నేర్పాలనే దృఢ సంకల్పాన్ని అనేక కష్ట నష్టాల నడుమ అమలు చేసిన, మహిళాభ్యుదయ మార్గదర్శి మహాత్మా పూలే అని కొనియాడారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఓబిసి ఉద్యోగుల సంఘం ప్రాంతీయ కార్యదర్శి ఆలేటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్ సింగ్, ప్రాంతీయ కార్యదర్శి శేఖర్,ఎస్ఎంఓ కందుల సుబ్బారావు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.తిరుపతి, ప్రాంతీయ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, బిఎంఎస్ నాయకులు మూల రమణారెడ్డి,ఉడుత సాయి, కాపర్తి సతీష్, రాహుల్ ముదిమడుగుల, పులస కిరణ్, ఎన్ తిరుపతి, యామ కళ్యాణ్, సీనియర్ మేనేజర్ మురళీధర్ స్వామితో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వ "దళిత రత్న"
# అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావుకు సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, మహనీయుల జయంతోత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు రాష్ట్ర ప్రభుత్వ "దళిత రత్న" అవార్డు అందుకొని విశిష్ట గౌరవాన్ని పొందారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ డైరెక్టర్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి జి. జ్యోతి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ రుక్మరావు దళితరత్న అవార్డు పొందటం మనందరికీ గర్వకారణమని, రాష్ట్రస్థాయిలో ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ విద్యార్థుల చదువుపట్ల వారి బాగోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అందరు కూడా మంచి పేరు సంపాదించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి. అస్లాం ఖాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం కార్యదర్శి నెల్లూరు నాగేశ్వరరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్. విజయ, టౌన్ సభ్యుడు కె. పవన్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్స్ గ్రేసమ్మ, వెంగళరావు, ఎస్సీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ వెక్కిరాల, ఎం.డి. రహీమొద్దీన్, బీసీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ ఎం. చంద్రశేఖర్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ఎస్. వెంకట్ రెడ్డి, కె. నరేందర్ రెడ్డి, ఆర్. నాగరాజు, క్లాస్- ఫోర్త్ కార్యదర్శి వెంకటరమణ, ఎస్సీ వెల్ఫేర్ ఉద్యోగులు రాకేష్, ఎం.డి. ఫాతిమా, ఆర్. రామదేవి, ఎం. విజయలక్ష్మి, టి. వెంకటేశ్వర్లు, ఎస్. రవి కిరణ్, రమ్య, డిపిఓ కళ్యాణ్ చక్రవర్తి, బిసి వెల్ఫేర్ ఉద్యోగులు రాజిత, శారద, శ్రావంతి, ఎల్. వెంకటేశ్వర్లు, హరీష్, మైనారిటీ ఉద్యోగులు పాషా తదితరులు పాల్గొన్నారు.



## గులాంగిరీని రూపుమాపడమే పూలేకు ఇచ్చే ఘన నివాళి

**- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**



బోనకల్, నేటి శుభోదయ ::: అందరూ సమాన అవకాశాలు పొందగలిగే సమాజం కోసం పోరాడడమే మహాత్మా జ్యోతిరావు పూలే కు ఇచ్చే నిజమైన నివాళి అని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. స్థానిక షైన్ హైస్కూల్లో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో నేటి విద్యావిధానం - రావలసిన మార్పులు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి గుగులోతు నరేష్ అధ్యక్షతన జరిగిన సెమినార్ లో పల్లా కొండలరావు మాట్లాడుతూ రెండు వందల ఏండ్ల క్రితం గులాం గిరీ అనే పుస్తకం రచించి కులం పేరుతో బ్రాహ్మణిజానికి వ్యతిరేకంగా పోరాడి మహాత్ముడిగా పూలే నిలిచారన్నారు. మనసుల్లో బానిస భావజాలం నశించి ఆధిపత్య వర్గాలకు గులాం గిరీ చేయకుండా శక్తివంతులుగా ఎదగాలంటే విద్యను ఆయుధంగా వాడాలని పూలే చెప్పారన్నారు. తొలిసారిగా మహిళల కోసం పాఠశాల ప్రారంభించారని గుర్తు చేశారు. తన జీవిత భాగస్వామిని తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా నిలిపాడన్నారు. ఎన్నో అవమానాలు, దాడులను ఎదుర్కొని సావిత్రీబాయి పూలే నిలవబట్టే నేడు బాలికలు ధైర్యంగా విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారన్నారు. సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి కుల ఆధిపత్యంపై, మూఢ నమ్మకాలపై, మహిళా విద్య కోసం, మనిషి శక్తివంతుడిగా ఎదగడం కోసం విద్య అవసరమేమిటన్న దానిపై రచనలు, పోరాటాలు చేస్తూ స్వయంగా పాఠశాలలు నిర్వహించారని తెలిపారు. మతంలో ఉన్న మానవీయ విలువలు కొనసాగిస్తూ మూఢత్వం, ఆధిపత్యం, దోపిడీ, పీడన, కుల వివక్షతలపై పోరాడేలా నేటి విద్యార్థులు కృషి చేయాలన్నారు. రాజ్యాంగ అధ్యయనంతో పాటు ఆచరణలో జరుగుతున్న లోపాలను విద్యార్థులు గ్రహించి చైతన్యం పెంచుకోవాలన్నారు. సిలబస్ లో శాస్త్రీయ అంశాలు పెంచేందుకు అందరం కలిసి పోరాటం చేయాలన్నారు. కేవలం మార్కుల కోసం బట్టీ పట్టకుండా ప్రకృతిని ప్రజలను కాపాడుకోవడం కోసం అంతరాలు, దోపిడీ, ఆధిపత్యం లేని సమాజం కోసం కృషి చేయడం ద్వారా పూలే వంటి మహనీయుల కలలను సాకారం చేద్దామన్నారు. తొలుత పెద్దబీరవల్ల సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ శ్వేత, సిఐటియు జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ మెంబర్ దేగల వేలాద్రి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు పూలే కు పూలతో నివాళులు అర్పించారు. పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు, పెద్దబీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావులను షైన్ హైస్కూల్ సిబ్బంది ఘనంగా సత్కరించారు.



## ఐదో డివిజన్లలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఐదో డివిజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ హాజరై అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు వారికి ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. ప్రతి అర్హురాలికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఖమ్మం నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, స్థానిక కార్పొరేటర్ పల్లెబోయిన భారతి చంద్రం, నాగేశ్వర్రావు ,ఉపేందర్ , లక్ష్మణ్, కోనేటి నారాయణ్ , బడే సాహెబ్ , నూర్ పాషా , వీరయ్య గౌడ్ , నరేష్ కుమార్, వెంకటేశ్వర్ , మురళి , రమేష్ , కొత్త శ్రీనివాసరావు ,సరిత,హనుమంత్ రావు,నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ని ఘనంగా నిర్వహించిన బిఆర్ ఎస్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని శ్రీశ్రీ సర్కిల్ నందు ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఖమ్మం నగర బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని అన్నారు. సమాజంలో సమానత్వం, విద్య, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం ఖమ్మం కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో బీసీ వర్గాల నాయకులను అవమానించే విధంగా వ్యవహరించడం చాలా దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఉదయం 9:00 గంటలకు కార్యక్రమం అని చెప్పి బీసీ వర్గాల ప్రతినిధులను పిలిపించి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆలస్యంగా వచ్చి కనీసం జ్యోతి ప్రజ్వలన కూడా చేయకుండా, వేదికపై ఉన్న బీసీ నాయకులను పట్టించుకోకుండా వెళ్లిపోవడం అవమానకరమని అన్నారు.అంతేకాకుండా కె. చంద్రశేఖర్ రావు ప్రభుత్వంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీసీల అభివృద్ధి కోసం బీసీ భవన్‌కు స్థలం, నిధులు కేటాయించి పనులు ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే అని చెప్పారు. కానీ ప్రస్తుతం ఆ భవనాన్ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేయడమేనని, వెంటనే బీసీ భవన్ పనులు పూర్తి చేసి,



బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే బలహీన వర్గాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ,కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, బిసి సెల్ నగర అధ్యక్షులు మేకల సుగుణ రావు, మాజీ జడ్ పి టి సి రాంబాబు, నగర ప్రచార కార్యదర్శి షేక్. షకినా, బిఆర్ టియు జిల్లా అధ్యక్షులు పాష, గొల్లపూడి రాంప్రసాద్, పొదిల నాగరాజు, చెన్నబోయిన ఉదయ్ ,సత్తార్,కోడిరెక్కల ఫ్రాన్సిస్, షేక్. ఉస్మాన్,రఫి, తోడేటి లింగరాజు, దడవాయి సఫుం మోటే కుమార్, పిడతల రాంమూర్తి, చిలుముల కోటి తదితరులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే

**- పూలే 199వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్**



కామేపల్లి నేటి శుభోదయ ::: చిన్నతనం నుంచి సామాజిక అసమానతలను చూసి చెల్లించిపోయి కుల వ్యవస్థను వ్యతిరేకించి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా వ్యక్తి జ్యోతిరావు పూలే అని, కామేపల్లి మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్, మేకల మల్లిబాబు యాదవ్ అభివర్ణించారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి అగ్రకులాలు ఆదిపత్యం తో అహంకారంతో అణగారిన వర్గాలను చులకనగా చేసి, చదువుకుంటే ఎక్కడ విజ్ఞానాన్ని పెంచుకుంటారేమోనని భయం చేత కనీసం పాఠశాలకు కూడా రానీయని దుస్థితి ఏర్పడిందని, బానిసలుగా వెట్టి చాకిరీలుగా మాత్రమే ఉండాలని, అంటరాని వారిగా పరిగణించేవారని, వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని స్త్రీ విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం, హక్కుల కోసం పోరాడి న యోధుడు పూలే అనే పేర్కొన్నారు. స్త్రీలకు విద్య ఉంటే ఆ కుటుంబంలో వెలుగు వస్తుందని భావించి తన సతీమణి సావిత్రిబాయి పూలే తో ఒక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అణగారిన వర్గాల కోసం సత్యశోధక సమాజ్ అనే సంస్థను స్థాపించి, గులాం గిరి రైతు గోడు అనే రచనల ద్వారా కులతత్వ నిర్మూలన వ్యవస్థకు కృషి చేశారన్నారు. ఈ రోజులలో వ్యవస్థ కొంత మారినప్పటికీ ఇంకా కుల వివక్ష తగ్గలేదని, పూలే స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఏకం కావలసిన అవసరం ఉందని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లాలు నాయక్, ముదిరాజ్ సంఘం మండల నాయకులు శీలం పుల్లయ్య, మైనార్టీ నాయకులు షేక్ అక్బర్,మేకల లక్ష్మీనారాయణ, బాదావత్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్య మండల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



వైరా, నేటి శుభోదయ ::: కళ కల కోసం కాదని, ప్రజల కోసమని, ప్రజా కళలు వర్ధిల్లాలని నినాదంతో ఈనెల 15 16 17 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు నామాలక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.ప్రజానాట్యమండలి వైరా డివిజన్ ముఖ్యుల సమావేశం చెరుకు మళ్ళీ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదం మతోన్మాద విష సంస్కృతి ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని భారతదేశం నిజమైన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుటకు ప్రజానాట్యమండలి కృషి చేస్తుందని ఈ ప్రత్యామ్నాయ సంస్కృతి నిర్మాణం కై రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలకు పిలుపునిస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళాకారుల పట్ల కళా ప్రజా కలల పట్ల చేస్తున్న నిర్లక్ష్య ధోరణి పై తీర్మానాలను ఆమోదించి ప్రజా కళల అభివృద్ధికి ప్రజా ఉద్యమాలకు సంఘీభావంగా ప్రజలను ఒడగట్టి నూతన సంస్కృతి కోసం కృషి చేస్తుందని లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రజానాట్యమండలి నిర్మాణానికి కావలసిన సహకారాన్ని సంఘీభావాన్ని ప్రజలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు, కే నరేంద్ర, రుద్రాక్షల నరసింహ చారి, ఆదిమాళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఏఎల్ ఓబీసీ అధ్యక్షుడు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో

# పూలే 199వ జయంతి వేడుకలు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి ఏప్రిల్ 11,: 2026.సమాజంలో అణచివేతకు గురవుతున్న వర్గాల సాధికారత కోసం, మహిళా విద్య కోసం జీవితాన్ని ధారపోసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని హెచ్‌ఏఎల్ (నాశా) యాక్సెసరీస్ విభాగం సీఈఓ సత్యనారాయణ కొనియాడారు. శనివారం హెచ్‌ఏఎల్ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

### ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు:

సంఘం అధ్యక్షుడు రవికుమార్ ముదిరాజ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్‌ఏఎల్ యాక్సెసరీస్ విభాగం సీఈఓ సత్యనారాయణ హాజరుకాగా, గౌరవ అతిథులుగా హైదరాబాద్ ఏవినిక్స్ ఈడీ రామ్మోహన్ రావు, సిటిపి చీఫ్ మురళీకృష్ణ, లైసన్ ఆఫీసర్ శ్రీహరి రావు విచ్చేశారు. వారు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.

### మహిళా సాధికారతకు పూలే స్ఫూర్తి:

ఈ సందర్భంగా సీఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న హక్కులు ఎందరో మహనీయుల పోరాట ఫలితమని గుర్తుచేశారు. "దేశంలో అణచివేతకు గురవుతున్న మహిళలకు అక్షర జ్ఞానాన్ని అందించి, వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత పూలేకే దక్కుతుంది. ఆయన ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం," అని పేర్కొన్నారు.

### ప్రభుత్వానికి ఓబీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి:

కార్యక్రమంలో ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి ముదిరాజ్ మాట్లాడుతూ.. ఓబీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కింది డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.. ఇందులో భాగంగా ఓబీసీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను పూర్తిగా ఎత్తివేయాలి, ఎన్సీఎల్ (ఛీజా) సర్టిఫికేట్ పొందడానికి వార్షిక ఆదాయ పరిమితిని 15 లక్షలకు పెంచాలి, ఓబీసీల సంక్షేమం కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఓబీసీ అభ్యర్థులకు వయో పరిమితిని 5 ఏళ్లకు సడలించాలని కోరారు .

ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు వెంకటాద్రి, ఆర్. వెంగళ్ రావు, కర్క నాగరాజ్, జీవన్, శ్రీనివాస్ బాబు, విజయ్ ప్రసాద్‌తో పాటు ఓబీసీ ఆఫీస్ బేరర్లు మధు సూదన్, చలం, కేవీ రవికుమార్, చంద్రశేఖర్, భూపాల్, భాగ్య లక్ష్మి, సాయికుమార్ గౌలికర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధే మా అజెండా, రాజకీయాలకు తావులేదు

**- మున్సిపాలిటీకి రూ.58.95 కోట్లు కేటాయించాం**

**- పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం**

**- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

**- రూ.4.50 కోట్లతో రహదారి నిర్మాణం**

వరంగల్ క్రాస్ రోడ్డు ఆటోనగర్ నుంచి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు రూ.4.50 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 32 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.58.95 కోట్లు కేటాయించిందన్నారు. ఆటోనగర్ మీదుగా సాగే ఈ రహదారి పూర్తయితే రవాణా కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు.

**- ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యం**

గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదల ఇళ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని మంత్రి విమర్శించారు. "ప్రజా పాలన మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. త్వరలోనే రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తాం" అని ప్రకటించారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, మహిళా సంఘాలకు ఏటా రూ.24 వేల కోట్ల మేర వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వివరించారు.

**- లబ్ధిదారులకు బాసట**

ఖమ్మం రూరల్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని 64 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను, 227 మందికి రూ.70.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ వంటి హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతి రావు పూలే

**: రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- పూలే ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్**



ఖమ్మం, ఏప్రిల్, నేటి శుభోదయ :సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే



అని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం స్థానిక శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పాల్గొని, జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేడు మహనీయుడు జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం గొప్ప గౌరవమని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆ కాలంలో కుల, మత భేదాలు ఉన్న పరిస్థితుల్లో సామాజిక సంస్కరణలకు పూలే శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. మొదటగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, ఆ తర్వాత ఆమె ద్వారా బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. ఆ రోజుల్లో కుల వివక్ష కారణంగా అనేక వర్గాల ప్రజలను దేవాలయాలు, పాఠశాలల్లోకి అనుమతించని పరిస్థితులను పూలే ధైర్యంగా ఎదిరించి సమాజంలో మార్పు తీసుకువచ్చారని తెలిపారు. అందుకే వారి జయంతిని ఘనంగా జరుపుకుంటున్నా మని అన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత బిసి వర్గానికి 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సైంటిఫిక్ గా ప్రూవ్ చేసి పూర్తి చిత్తశుద్ధితో ప్రయత్నించిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసని, బీసీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కుల వివక్ష లేకుండా సమాజం అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరూ విద్యను పొందాలని శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే బోధించిన సిద్ధాంతాలని తెలిపారు. ఆ కాలంలోనే మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి అపారమని గుర్తుచేశారు. పేదలకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వారి ఆశయాలను మరోసారి స్మరించుకొని, మంచి సమాజ నిర్మాణం కోసం వారు చూపిన మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి. జ్యోతి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు, కుల సంఘ నాయకులు, ప్రతినిధులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ తరహాలో మున్సిపాలిటీల్లో ఉపాధి పనిని ప్రవేశపెట్టాలి

**వ్యకాస జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ డిమాండ్**

**- పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12,000 ఇవ్వాలి**

**- వ్యకాస సంఘం వైరా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ**



వైరా, నేటి శుభోదయ ::: కేరళ తరహాలో తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో ఉపాధి పనిని ప్రవేశపెట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం వైరా పట్టణ మహాసభ స్థానిక బోడెపూడి భవనంలో కిన్నెర మోతీర అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాకా గ్రామీణ పేదలకు, పట్టణ పేదలకు ఉపయోగపడుతున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ బిల్లు తెచ్చి ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందని విమర్శించారు. పని హక్కుగా ఉన్న చట్టాన్ని రద్దు చేసి పథకం రూపంలో తెచ్చిన బిల్లుతో వ్యవసాయ కూలీలు, పేదలకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన అన్నారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో కేరళ తరహాలో ఉపాధి పనిని ప్రవేశపెట్టాలని, సంవత్సరంలో 150 రోజులు పని కల్పించాలని, రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక రద్దు చేసిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, వీబీజీ రాంజీ బిల్లును తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధికి 90 శాతం నిధులు కేటాయించే వారిని, నేడు దానిని 60 శాతానికి తగ్గించి రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం భరించాలని బిజెపి ప్రభుత్వం పేర్కొన్న బిల్లును పార్లమెంట్ ఆమోదించటం అన్యాయమని అన్నారు. మోడీ అంతర్జాతీయ విషయాల్లో అవలంబిస్తున్న విధానాలు, యుద్ధాన్ని ఖండించకుండా మౌన మునిగా ఉండటం వల్ల భారత దేశంలోని ప్రజల మీద కూడా భారం పడుతుందని అన్నారు. ప్రజా ఉద్యమాలను కాపాడుకోవాలని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జిల్లా, రాష్ట్ర, దేశ మహాసభల్లో చర్చించి కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని, ప్రజలందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం వైరా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ కేంద్ర, కేంద్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే దాంట్లో భాగంగా కుల విభజన, రెండు పూటలా ఫోటో సిస్టం, డ్రోన్ సిస్టం, కఠినమైన నిబంధనలు తెచ్చిందని వీటన్నింటినీ రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి గ్రామీణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని వెంటనే అమలు చేయాలని కోరారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఆసరా, వితంతు, వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని, హామీ ప్రకారం 4,000 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.

**-వ్యకాస వైరా పట్టణ నూతన కమిటీ ఎన్నిక**

**- అధ్యక్ష, కార్యదర్శులుగా తాటి ఏసు, గుమ్మా నరసింహారావు**

అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం వైరా పట్టణ అధ్యక్షులుగా తాటి ఏసు, కార్యదర్శిగా గుమ్మా నరసింహారావు, ఉపాధ్యాయులుగా ఓర్సు సీతారాములు, సహాయ కార్యదర్శిగా చిత్తారు మురళి తోపాటు మరో 12 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గొడ్ల లక్ష్మి నారాయణ, కాంద్ర అమృతమ్మ, బండి శ్రీనివాసరావు, వల్లపు ఏడుకొండలు, ఏరువ నరసింహారావు, బండి అనసూయమ్మ, బొల్లెపోగు తిరుపతిరావు, ఐద్వా నాయకురాలు మాడపాటి సుజాత, తెలంగాణ రైతు సంఘం నాయకులు కొంగర సుధాకర్, సిఐటియూ నాయకులు సుంకర సుధాకర్, పాపగంటి రాంబాబు, అమరనేని కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ నాగుల్ పాషా, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, సోషల్ మీడియా వైరా డివిజన్ కన్వీనర్ గుడిమెట్ల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ గురుకుల భవన నిర్మాణ పనులను
# క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్

ఏప్రిల్ చివరి లోగ హాస్టల్ భవనాలు బేస్ మట్టం స్థాయికి రావాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



వైరా నేటి శుభోదయ:వైరా నియోజక వర్గ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ఏప్రిల్ చివరి నాటికి సీనియర్ హాస్టల్ భవనాలు బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలనిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శనివారం వైరాలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూవైరా సాంఘీక సంక్షేమ గురుకులంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. పనులు మంచి వేగంతో కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రణాళిక ప్రకారం 4 జూనియర్, 9 సీనియర్ హాస్టల్ బ్లాకులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జూనియర్ హాస్టల్ బ్లాకుల రాఫ్ట్ ఫౌండేషన్ పనులు జరుగుతున్నాయని, సీనియర్ హాస్టల్ బ్లాకు ఫౌండేషన్ పనులు ప్రారంభించి, పాత భవనాలను తొలగించి, ఏప్రిల్ నెలాఖరు నాటికి బేస్మెంట్ స్థాయికి తీసుకొనిరావాలని అధికారులను ఆదేశించారు.



ఖమ్మం జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నా యని తెలిపారు. ఈ పాఠశాలల్లో జూనియర్, సీనియర్ హాస్టల్ బ్లాకులు, అకాడమిక్ బ్లాకులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి నివాస గృహాలు కూడా నిర్మించ బడుతున్నాయని అన్నారు. ఈ స్కూళ్లకు సంబంధించిన భూ సంబంధిత సమస్యలన్నీ పరిష్కరించామని, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.కలెక్టర్ వెంట ఈడబ్ల్యుఐడిసి ఈఈ బుగ్గయ్య, వైరా మునిసిపల్ కమీషనర్ గురులింగం, తహసిల్దార్ సురేష్, ఎంఈఓ వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి ప్రదాత పూలే

- ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య
- జ్యోతి రావుపూలే కు ఘన నివాళులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: అణచివేత, కుల వివక్షకు వ్యతిరేకంగా గొంతెత్తి వెలుగు చూపిన మహాత్మా జ్యోతి రావు పూలే కోట్లాదిమంది బడుగు బలహీనవర్గాలకు ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పేర్కొన్నారు.శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కృషిభవన్ లో ఘనంగా జరిగింది. కులవివక్షకు వ్యతిరేకంగా దళితుల హక్కుల కోసం పోరాడిన ఉద్యమకారుడు, 1848లోనే బాలికల విద్యకై ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేసిన గొప్ప దార్శనికుడు జ్యోతి రావుపూలే, వారి ఆశయాలు స్ఫూర్తి గా సమాజం ముందడుగు వేయాలని అదే ఆ మహనీయునికి నిజమైన నివాళి అవుతుందని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అన్నారు.ముందుగా పూలే చిత్రపటానికి ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ పూలమాల వేయగా, పెద్ద సంఖ్యలో హాజరైన పెన్షనర్లు నివాళులు అర్పించారు.కార్యక్రమంలో జిల్లా సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు, కార్యదర్శులు బెల్లంరాధాకృష్ణమూర్తి, కనపర్తి నాగప్రసాద్, యండిహుస్సన్, చాపలమడుగు సుధాకర్,జిల్లానాయకులు వీరభద్రరావు, అబ్రహం, శ్రీనివాస్,ప్రసాద్, నాగేశ్వరావు, సీనియర్ పెన్షనర్, విశ్రాంత మండల విద్యాధికారి దుగ్గినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా ను
# ప్రారంభించిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నందు కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా ను శనివారం ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ తో కలిసి ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి రసాయన పదార్థాలు వాడకుండా కార్బైడ్ రహిత మామిడి పండ్ల ను ప్రజలకు అందించడంలో తన వంతు పాత్ర పోషించిన ఉత్తమ రైతు అవార్డు గ్రహీత బాణోత్ లక్ష్మణ్ నాయక్ ను అభినందించారు . గత 14 సంవత్సరాల నుండి తనను ఆదరిస్తున్న ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, ఉద్యాన శాఖ అధికారి అనిత శ్రీ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .




## 44 వ డివిజన్లలో ఇందిరమ్మ చీరలను పంపిణీ
## చేసిన కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ



ఖమ్మం, నేటి శుభోదయ :::ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 44 వ డివిజన్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పాలక సంస్థ 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ హాజరై అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు వారికి ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. ప్రతి అర్హురాలికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా 44 వ డివిజన్ లో సుమారుగా రెండు వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశామని డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పేర్కొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

: మంత్రి పొంగులేటి

-మంగళగూడెంలో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ఖమ్మం, ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

### - వరద కష్టాలకు చెక్

మంగళగూడెం గ్రామంలో రూ. 2 కోట్ల 50 లక్షల వ్యయంతో కొత్తూరు నుండి కాచిరాజుగూడెం వరకు చేపట్టనున్న రోడ్డు, స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పర్యటనలో ఈ ప్రాంతంలో వరదల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూశానని, ఆనాడు ఇచ్చిన హామీని నేడు నిలబెట్టుకోవడం సంతృప్తిని ఇస్తోందని అన్నారు. కల్వర్టు పనులను నాణ్యతతో, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.



### - మండలాభివృద్ధికి రూ.64.92 కోట్లు

గడిచిన 27 నెలల కాలంలో ఖమ్మం రూరల్ మండలానికి రూ.64.92 కోట్ల అభివృద్ధి నిధులు వెచ్చించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రైయిన్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించామని, మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

### - సంక్షేమ పథకాలపై భరోసా

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి రూ. 500 బోనస్ వంటి పథకాలు నిరుపేదలకు అండగా నిలుస్తున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి దశ మంజూరైందని, త్వరలోనే రెండో దశ ఇళ్లను కూడా అందిస్తామని చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల సంక్షేమం నుంచి వెనక్కి తగ్గేదే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమం లో
## పాల్గొన్న అధికారులు వివిధ పార్టీల నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 11:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమములో భాగంగా ఈరోజు మహేశ్వరం మండల వైద్యులు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కల్పన. హెచ్ ఈ ఓ నరసింహ స్వామి. నోడల్ ఆఫీసర్ సువర్ణ. ఏఎన్ఎం జీడి లిల్లీ. ఆశా వర్కర్లు శైలజ. చంద్రకళ. లక్ష్మి తదితరులు కలిసి ర్యాలీ తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్. ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్. గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్. తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు. మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు క్రైల చంద్రయ్య ముదిరాజ్. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. మహేశ్వరం గ్రామ ఉపసర్పంచ్ జోరాల రమేష్. మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. మహేశ్వరం పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు క్రైల రాములు ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్. పేయ్యాల దేవేందర్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా.మహేశ్వరం మండల్ కాంగ్రెస్ యూత్ మీడియా కోఆర్డినేటర్ నడికూడా రాకేష్ ముదిరాజ్. మహేశ్వరం కోపరేట్ సొసైటీ మాజీ డైరెక్టర్ కడమోని ప్రభాకర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్.మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్. సేవియా నాయక్. ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్. స్వర్ణ గంటి భూషణ్. పీనమౌని శ్రీకాంత్ ముదిరాజ్ .గంగారం గ్రామపంచాయతీ సభ్యులు రవి నాయక్. కార్మిక సంఘం నాయకులు కటికల శంకర్ ముదిరాజ్. స్వర్ణ గంటి చంద్రయ్య. కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా

## త్రివేణి లో సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలన కై పాటుపడిన సామాజిక సంస్కర్త అని వారు చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన అనుచరులతో కలిసి 1873 సెప్టెంబర్ 24న "సత్యశోధక్ సమాజ్"స్థాపించి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారు, అలాగే ప్రస్తుత సమాజంలో అందరూ కలిసికట్టుగా ఉండాలని కుల, మత రహిత సమాజంలో మనమంతా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురలీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే

బార్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు



ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ, అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర కాంతిని నింపిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎడ్లపల్లి రమేష్ కొనియాడారు. శనివారం ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అక్షరమే ఆయుధంగా పోరాటం నాటి సమాజంలో వేళ్లూనుకున్న కుల వివక్షను, అంటరానితనాన్ని ధైర్యంగా ఎదిరించిన ధీశాలి పూలే అని ప్రశంసించారు. "విద్య అనేది కొందరి సొత్తు కాదు..

అది ప్రతి ఒక్కరి హక్కు" అని చాటిచెప్పడమే కాకుండా, తన భార్య సావిత్రిబాయి పూలేను తొలి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది స్త్రీ విద్యకు పునాదులు వేశారని గుర్తుచేశారు.

సమాజంలో సమూల మార్పుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొప్పుల రవికుమార్ జూనియర్ సీనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## సంసద్ ఖేల్ మహోత్సవ్‌తో గ్రామాల్లో క్రీడా ఉత్సాహం

కేశంపేట జట్టు విజయం మండలంలో క్రీడా జోష్. చింతకుంటపల్లి రన్నరప్‌గా మెరిసిన ప్రతిభ.గ్రామీణ యువత ప్రతిభకు కబడ్డీ వేదిక



కేశంపేట, నేటి శుభోదయఫ ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్‌లో భాగంగా కేశంపేట మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా నిర్వహించారు. మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి వచ్చిన జట్లు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి. గట్టి పోటీ నడుమ కేశంపేట గ్రామ జట్టు అద్భుత ఆటతీరు కనబరిచి మొదటి స్థానం దక్కించుకోగా, చింతకుంటపల్లి గ్రామ జట్టు రెండో స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకుంది.ఈ పోటీలను కంచుకోట మహేష్, క్రెడ్ల నరేందర్ రెడ్డి, యుగంధర్ సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించారు. పీఈటీగా ఆనంద్ బాబు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య మ్యాచ్‌లు సాగి ఉత్కంఠభరిత వాతావరణాన్ని సృష్టించాయి.భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాల మేరకు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంచింది. శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన వంటి విలువలు పెంపొందించడంలో ఇలాంటి పోటీలు కీలకమని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ యువత తమ ప్రతిభను వెలికితీసే వేదికగా ఈ టోర్నమెంట్ నిలించింది.

## వ్యసన బాధితులకు సమగ్ర చికిత్స
## , పునరావాస సేవలు అందుబాటులో జిల్లా కలెక్టర్ అంకిత్




ఃద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11, (నేటి శుభోదయ), కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ కౌన్సిలింగ్ సెంటర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. వ్యసన బాధితులకు సమగ్ర చికిత్స, పునరావాస సేవలు అందించేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అనంతరం అదే ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా మత్తు వ్యసనానికి గురైన వారికి ప్రత్యేక వైద్య చికిత్సలు, నిపుణుల పర్యవేక్షణలో పునరావాస సేవలు, నిరంతర కౌన్సిలింగ్ అందించబడతాయని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మద్యానికి బానిసై చికిత్స కోసం వచ్చిన రోగితో మాట్లాడి, రోజువారీ ఆదాయం, మద్యంపై ఖర్చు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ వ్యక్తి తాను మద్యం మానేందుకు పలు మార్లు ప్రయత్నించినప్పటికీ, వణుకుడు, ఫిట్స్ వంటి సమస్యలు రావడంతో చికిత్స కోసం ఈ కేంద్రానికి వచ్చానని తెలిపాడు. ఈ తరహా కేసులకు అందిస్తున్న వైద్య సేవలు, కౌన్సిలింగ్ విధానాలు, చికిత్స ప్రక్రియ గురించి కలెక్టర్ అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు పూర్తిగా కోలుకునేలా సమగ్ర చికిత్సతో పాటు నిరంతర కౌన్సిలింగ్ అందించాలని వైద్యులకు సూచించారు ఇదే సందర్భంగా "డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంగ్తెనింగ్ డే" కార్యక్రమం కింద నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి కలెక్టర్ ప్రశంస పత్రాలు, శిల్డులను అందజేశారు. యువతలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.మత్తు వ్యసన నిర్మూలనలో ప్రభుత్వ శాఖలు, వైద్య విభాగం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు బాధితులను ప్రోత్సహించి, ఈ కేంద్రం సేవలను వినియోగించుకునేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, ఆసుపత్రి సూపరెంట్ రమేష్, డాక్టర్ రాధిక, డాక్టర్ రాదా మోహన్, ఇతర వైద్యులు సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుణ్ణి
## అభినందించిన తెలంగాణ క్రీడామంత్రి వాకిటి శ్రీహరి

భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ రామిరెడ్డి..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11,( నేటి శుభోదయ),భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ పవర్ లిఫ్టింగ్ నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ అయినటువంటి డివి శంకర్రావు గారిని తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు వారిని సాలువాతో సత్కరించి ఘనంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73 సంవత్సరాల వయసులో గుండెకి బైపాస్ సర్జరీని సైతం లెక్కచేయకుండా జాతీయ స్థాయిలో బంగారు పథకాలు సాధించి నటువంటి డివి శంకర్రావు గారిని అభినందించడమే కాకుండా త్వరలో ఇంటర్నేషనల్ పోటీలలో కూడా రాణించి మన రాష్ట్రానికి మన ఇండియాకి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయనకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి,, జిల్లా కోశాధికారి, మహంతి వెంకటకృష్ణాజి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మహనీయులను అర్థం చేసుకుంటేనే చరిత్ర సృష్టిస్తం

**అవమానం..బానిసత్వం రూపుమాపేందుకే నా పోరాటం**
**- పోరాటం చేసే ప్రతి వ్యక్తిని ప్రోత్సహించేది అగ్రవర్ణాలే**
**మన ఓట్లతో గెలిచి సమాజం గురించి ఆలోచన చేయని దుద్దిళ్ల**
**- రెండున్నర ఏండ్లలో తమ్ముడికి పదవి ఇప్పించిన చరిత్ర ఆయనదే**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మంథని/రామగిరి, ఏప్రిల్-11, నేటి శుభోదయ:అట్టడుగు వర్గాల కోసం ఆనాడే ఆలోచన చేసిన మహనీయులను అర్థం చేసుకోకపోతే చరిత్ర సృష్టించలేమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహనీయుల మాసోత్సవాల్లో బాగంగా రామగిరి మండలం సెంటనరీ కాలనీలో మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి దీక్షాపరులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను చూడకపోయినా చిన్నప్పటి నుంచే న్యాయబద్దంగా సమాజం కోసం భవిష్యత్ కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. 1998లో తనకు అవమానం అంటే అర్థం అయిందని, దౌర్జన్యం, గుండాయిజం అంటే మంథనిలోని క్రీడామైదానంలో చూశానని తెలిపారు. ఎక్కడి నుంచే క్రికెట్ చూసేందుకు వచ్చి గ్రౌండ్‌లో నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని మంథనికి చెందిన మరో వ్యక్తి మధ్యలో ఆపి కొడుతుంటే చూసి ఇంత అన్యాయమా అని బాధలో ఆలోచన చేసి అవమానం బానిసత్వాన్ని రూపుమాపేందుకు నియోజకవర్గంలో యుద్దం మొదలుపెట్టానని అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే, డా బీఆర్ అంబేద్కర్‌ల గురించి 2011లో శంకర్‌లాల్ ద్వారా తెలుసుకుని అర్థం చేసుకుని ఆనాటి నుంచి ఇప్పటి వరకు వారి ఆశయాల కోసం పనిచేస్తున్ననని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాతనే మహనీయులను వాడుకుంటున్నరని మాట్లాడుకుంటున్నారని, కానీ 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 2015లోనే జ్యోతిబా పూలే క్యాంస విగ్రహం ఆవిష్కరణ చేశామని, రాష్ట్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం ఇక్కడే మొదటిదని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన మరుసటి సంవత్సరం నుంచే మహనీయుల మాసమని ప్రచార కర్యక్రమం నిర్వహించినట్లు ఆయన గుర్తు చేశారు. చాలా మంది ఇప్పటి వరకు అనుకుంటూనే ఉన్నరని మహనీయుల గురించి ఎంత చెప్పినా పుట్ట మధు ఓడిపోయాడని చులకనగా చూస్తూ అపహాస్యం చేస్తున్నరని, కానీ మహాబారతంతో అర్జునిడి లక్ష్యం ఏవిధంగా ఉంటుందో అదే విధంగా తనకు అంతిమ విజయం కన్పిస్తుందన్నారు. ఓటమిలో కూడా గెలుపును చూశానన్నారు. మహనయుల చరిత్ర చెప్తున్నం కనుకనే నిన్నటి వరకు ఉచితంగా ఓట్లు దండుకుని గెలిచిన మంథని ఎమ్మెల్యే ఈనాడు వేయి రూపాయలుపెట్టి ఓట్లు కొంటున్నాడని అయన అన్నారు. ఆనాడు కాన్సీరాం పదేపదే ప్రభుత్వాలను కూలదోస్తున్నరని అడిగితే ఎన్నిసార్లు ఎన్నికలకు వస్తే అన్నిసార్లు నా సమాజానికి పైసలు వస్తయని సంతోషపడ్డదని, అలాగే ప్రస్తుతం తాను సంతోషపడుతున్నానని అన్నారు. పదేండ్లు మనం అధికారంలో ఉన్నం ఓసీలకు, మన కులాలకు వ్యతిరేకమని కొందరు పిచ్చికుతలు కూస్తున్నరు కానీ పదేండ్లలో ఏ ఒక్క అగ్రవర్ణాన్ని ఇబ్బంది పెట్టని చరిత్ర చూపామన్నారు. ఈనాడు సమాజం ద్వంసమైతాందని, లారీల కింద పడి చనిపోయిన వారిని ఆ కుటుంబం రాకముందే పోస్టుమార్టం రూంలో పడేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కులాలకు వ్యతిరేకం కాదని, మహాత్మపూలే, అంబేద్కర్‌లాంటి మహనీయుల పోరాటానికి అగ్రవర్ణాలే బ్యాక్ గ్రౌండ్‌గా నిలిచారని, పోరాటం చేసే ప్రతి వ్యక్తికి బ్యాక్ గ్రౌండ్ ఉండి ముందుకు నడిపిచ్చిన వాళ్లు అగ్రవర్ణాలే అని అన్నారు. వందల సంవత్సరాల ముందు నుంచి చైతన్యవంతులు, ఆలోచన పరులు, సమాజాన్ని మేలుకొలుపాలనే వారు ఉంటరని, ఆనాడు పూలేకు అంబేద్కర్‌కు సహకారం చేసింది బ్రాహ్మణులేనని, తనకు ఈనాడు



సహకారం అందించేది బ్రాహ్మణులే అని అన్నారు. గతం నుంచి ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ఇచ్చినా, ముందుకు తీసుకెళ్లాలని ఆశించినా వెనుకబడే ఉన్నామని దానికోసమే ఈ పోరాటమన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే మన సమాజం గురించి ఏనాడు ఆలోచన చేయలేదని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆలోచన చేయలేదన్నారు. రాజ్యాంగం ఎప్పుడైతే మనకు అర్థం అయిందో, ఎప్పుడైతే ఏ విధంగా దేశాలు ముందుకు వెళ్తున్నయ్, నియోజకవర్గాలు ముందుకెళ్తయో అర్థం కావడం మూలంగానే వాళ్ల గురించి మాట్లాడుతున్నామే కానీ వాళ్లతో భూమస్యలు లేవు కుటుంబపంచాయతీ లేదు, ఆస్తుల సమస్యలేదని కేవలం మా ఓట్లు వేసుకున్న మీరు మా గురించి మా సమాజం గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదనే పోరాటం చేస్తున్నామన్నారు. ఓడేడ్ గ్రామంలో ఓ యువకుడు స్థాఫ్ట్‌వేర్ ఉద్యోగం నుంచి తొలగించడంతో తీవ్ర మనస్థాపానికి గురై తన కుటుంబానికి అండగా నిలువలేకపోతున్నానని చనిపోయాడని, అందుకు కారణం మనం ఓటు వేసి గెలిపించిన నాయకులు కాదా అని ప్రశ్నించారు. మానీఫెస్టో రాసి అందులో పొందుపర్చిన ఒక్క అంశాన్ని అమలు చేయకుండా 370హమీలను పూర్తి చేసినని అబద్దాలు చెప్తున్నాడని ఆయన వివరించారు. దీనిపై ప్రశ్నించే తత్వం రాకపోతే వెనుకబడే ఉంటామన్నారు. బీసీలు మహనీయుల చరిత్ర ఎప్పటి వరకు వినరో అప్పటి వరకు చరిత్ర సృష్టించరన్నారు. అలాగే ఎస్సీలను ప్రేమించకుండా కలుపుకుని పోనంత వరకు మనం కిందకే పోతామన్నారు. ప్రతి బీసీ పూలే చరిత్ర వినాలని ఆయన పిలుపునిచ్చారు. ఆనాడు పూలేను గురువుగా స్వీకరించి అర్థం చేసుకున్నడు కనుకనే అంబేద్కర్ అంత గొప్పవాడయ్యారన్నారు. ఈనాడు బీసీల్లోని కులాలను వేరు చేసుకుంటూ పటేల్, గౌడ్, ముదిరాజ్, యాదవ్ అంటూ జెట్కాలు పెట్టుకుంటున్నామని, ముందు ఆ జెట్కాలను పెట్టుకోవడం మానుకోవాలన్నారు. కేవలం బీసీలు అంటే అన్ని కులాలను కలుపుకుపోవాలే కానీ అందులో విభజన చేసుకోవద్దన్నారు. కులాల పేరుతో మనల్ని విభజించారని, మనలో వైషమ్యాలు పెంచారని ఆయన గుర్తు చేశారు. మాలమాదిగలు, బీసీలను కలువకుండా చేసిన చరిత్రను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాను ఈనాడు ఏ కుల సంఘ మీటింగ్‌కు వెళ్లడం లేదని, కేవలం బీసీల మీటింగ్ అంటేనే వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఆనాడు బీసీలకు రిజర్వేషన్‌లు ఉండాలని కోరుకున్న అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ మనకు దూరం చేసిందని, ఒక్కవర్గానికి చెందినవారని ప్రచారం చేసిందన్నారు. అంబేద్కర్ రిజర్వేషన్‌ల పుణ్యాన ఈనాడు ఎస్సీలు అసెంబ్లీ, పార్లమెంట్‌లో కూర్చుంటరనే విషయాన్ని బీసీలు గుర్తించాలన్నారు. ఆనాడు అంబేద్కర్‌ను అర్థం చేసుకుని ఆయన వెంట ప్రయాణం చేసి ఉంటే ఇప్పటికే గొప్పగా ఎదిగివాళ్లమని అన్నారు. నియోజకవర్గంలో 40ఏండ్లు ఒక కుటుంబం ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న మనల్ని విడగొట్టి వాళ్ల రాజ్యం ఏలుతాండ్లని, రెండున్నర ఏండ్లలో అన్న తర్వాత తమ్ముడికి పదవి వచ్చిందే తప్ప మరొకరికి పదవులు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహనీయుల చరిత్ర చెప్పడం మూలంగానే కాంగ్రెస్‌పార్టీలో ఐదు, పదిశాతం మందికి పదవులు ఇచ్చి గౌరవిస్తున్నారనే విషయాన్ని చాటి చెప్పాలన్నారు. బీసీలు మహనీయుల చరిత్రను అర్థం చేసుకోవాలని, ఆ దిశగానే తన పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.అనంతరం మంథనిలోని జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సహపంక్తి బోజనం ఏర్పాటు చేయగా మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ దీక్షపరులకు బోజనం వడ్డించారు.



## బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

**సమానత్వం కోసం పూలే బాటలో నడవాలి- నాయకులు**



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే 199వ జయంతి సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావ్ పూలే సామాజిక న్యాయం, సమానత్వం, విద్యాభివృద్ధి కోసం చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి నేటికీ మార్గదర్శకమని తెలిపారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ మండల నాయకులు రమేష్ గౌడ్, డీఎస్పీ మండల ఉపాధ్యక్షులు ఆనంద్, మండల నాయకులు కృష్ణ, విష్ణు, పురుషోత్తం, నరేష్, తిరుపతి, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలపాలి

**ఈ నెల 13వ తేదీన జరగబోవు మహాసభను జయప్రదం చేయండి.**
**గోడ ప్రతులు ఆవిష్కరణలో జేఏసీ చైర్మన్**
**అమర్నేని రామారావు, కన్వీనర్ వెంకట పుల్లయ్య**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11, (నేటి శుభోదయ), తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ( టి జి ఈ జె ఎ సి) భద్రాచలం పక్షాన... ఆంధ్రాలో కలపబడిన ఐదు గ్రామ పంచాయతీలు కన్నాయిగూడెం, పిచికలపాడు, పురుషోత్తం పట్నం, గుండాల, ఎటపాక, సంబంధించిన గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణ- భద్రాచలంలో విలీనం చేయాలని ఈ నెల 13వ తేదీన సోమవారం జరగబోవు మహాసభకు సంబంధించిన గోడ ప్రతులను నేడు భద్రాచలం హరిత టూరిజం నందు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ అమర్నేని రామారావు కన్వీనర్ వెంకట పుల్లయ్య మాట్లాడుతూ..

13వ తారీకు సోమవారం జరగబోవు మహాసభను మేధావులు మహాను భావులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు అన్ని కుల సంఘాలు, గిరిజన ఆదివాసి సంఘ నాయకులు, రాజకీయ నాయకులు పుర ప్రముఖుల తో పాటు ఐదు గ్రామ పంచాయతీ సర్పంచులు అదేవిధంగా అక్కడి ప్రజలు ఉద్యోగస్తులు అందరు కూడా ఇదే ఆహ్వానంగా భావించి పెద్ద సంఖ్యలో హాజరై దానిని జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టీఎన్జీఎస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు సెక్రెటరీ బాలకృష్ణ గెజిటెడ్ అసోసియేషన్ సభ్యులు కామేశ్వరరావు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చల్లగుల్ల నాగేశ్వరరావు, ఎల్ఐసి శ్రీనివాస్ మూర్తి గాంధీ, డాక్టర్ కాంతారావు, ఐదు గ్రామపంచాయతీ సభ్యులు నక్క వెంకన్న, సత్యం వార్డు మెంబర్లు అశోక్ శాంతారావు జగన్మోహన్రావు దత్తాత్రేయ రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సిఎస్సి, సిఎస్ఎం అండ్ ఎఐడి, ఈసీఈ, ఎంబీఏ విద్యార్థునుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఈ కళాశాల స్థాపించడం యొక్క ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికలకు ఉన్నత విద్యను అందించి, వారికి సాధికారత కల్పించడమని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎంతోమంది ప్రతిభావంతులైన అమ్మాయిలు సరైన అవకాశాలు లేక వెనుకబడిపోతున్నారని ,అలాంటి వారికి మంచి విద్య, నైపుణ్యాలు అందించి, వారి జీవితాలను మార్చడమే మా లక్ష్యమని, ఈ సంస్థ ద్వారా విద్యార్థినులు కేవలం డిగ్రీలు పొందడం మాత్రమే కాకుండా, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకుంటున్నారు, గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం సంస్థపై విశ్వాసం ఉంచిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించి, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ మా కళాశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం



అకడమిక్స్‌కు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, బలమైన విద్యా పునాది ద్వారా విద్యార్థులు తమ రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మా అధ్యాపక బృందం కృషి చేస్తుందని,




అలాగే అకడమిక్స్‌తో పాటు ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేస్తున్నామని, ఈ సంవత్సరం మొత్తం 262 పైగా విద్యార్థులు వివిధ బహుళ జాతి సంస్థలలో ఎంపిక అవ్వడం ఎంతో గర్వకారణమని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరుస్తున్నామని, ఇంటర్న్‌షిప్‌లు, హ్యాకథాన్‌లు, ఇండస్ట్రీ డెవలప్మెంట్ ట్రైనింగ్, స్కిల్ డెవలప్మెంట్, రీసెర్చ్ కార్యకలాపాల ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించి, సృజనాత్మకతను ప్రోత్సహిస్తున్నామని, ఈ కార్యక్రమాలు ద్వారా విద్యార్థులలో ఆలోచనా శక్తిని, సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని పెంచుతున్నాయని, మా విద్యార్థులు అకడమిక్‌గా మాత్రమే కాకుండా, అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా మేము నిరంతరం కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి చేరుకుని తమ ప్రతిభను ప్రపంచానికి చాటాలని తెలిపారు.ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించాలంటే కేవలం విద్య మాత్రమే కాకుండా, పట్టుదల, కృషి ఆత్మవిశ్వాసం కూడా అవసరమని, విద్యార్థినులు ఈ రోజు పొందిన గ్రాడ్యుయేషన్ వాళ్ళ కష్టానికి గుర్తింపు మాత్రమే కాదు, వారి భవిష్యత్తుకు ఒక బలమైన పునాది అని, ప్రపంచం వేగంగా మారుతోంది, కొత్త అవకాశాలు, కొత్త సవాళ్లు ప్రతిరోజూ ఎదురవుతున్నాయి. వాటిని ధైర్యంగా ఎదుర్కొని, నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని, మీరు సాధించే ప్రతి విజయం మీ కుటుంబానికి, మీ గురువులకు, మా సంస్థకు గర్వకారణం అవుతుందని, విద్యార్థినులు ఉన్నత స్థాయికి చేరుకుని, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా మారాలని తమ కళాశాలకు, పనిచేసే సంస్థకు, తల్లిదండ్రులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సమెమెంటోలు అందజేశారు. విద్యార్థులు వినోద కార్యక్రమాలతో ఈ వేడుకను మరింత ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన సిఎస్సి విభాగాధిపతి ఐ. నరసింహారావు, సి ఎస్ ఎం అండ్ ఏఐడీ విభాగాధిపతి డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి డి రమేష్, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి ఎన్. అనిత, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పి. విజయలక్ష్మి, బిసిఏ విభాగాధిపతి జి హరికృష్ణ, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం గర్వకారణం

**జిల్లా కలెక్టర్ అంకిత్.**
**సమన్వయంతోనే జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు.**
**వైద్య శాఖకు కలెక్టర్ అభినందనలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11, (నేటి శుభోదయ),ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల్లో ఒక భాగంగా జిల్లా వైద్య విధానం పరిషత్ ఆసుపత్రుల సిబ్బందికి ప్రశంస పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం పాల్వంచ పెద్దమ్మ గుడి సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై, వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి, వారి సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంగా ఉన్న జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలను అందించడం ఎంతో సవాలుతో కూడుకున్నదైనా, జిల్లా వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో



ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంలో వైద్య శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు .గతంలో మారుమూల గ్రామాలకు సరైన



రహదారి, కమ్యూనికేషన్ సదుపాయాలు లేకపోవడం వల్ల వైద్య సేవలను సమర్థవంతంగా అందించడంలో అనేక సమస్యలు ఎదురయ్యాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో చర్ల, గుండాల వంటి దూర ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సేవలను అందించడం సాధ్యమైందని తెలిపారు. టెలీమెడిసిన్, డిజిటల్ కనెక్టివిటీ, మొబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు సమయానికి చికిత్స అందించడం సాధ్యమవుతోందని చెప్పారు.ఈ విజయానికి ఆశా కార్యకర్తల నుండి ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, వైద్యులు, జిల్లా స్థాయి అధికారులు వరకు అందరి సమన్వయం ముఖ్య కారణమని కలెక్టర్ అన్నారు . ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడం వల్లనే జిల్లాకు రాష్ట్ర స్థాయిలో అత్యున్నత అవార్డులు లభించాయని తెలిపారు. ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు.జిల్లా వైద్య శాఖ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి, రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయితో పాటు దేశ స్థాయిలో కూడా అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రతి పల్లె, ప్రతి గిరిజన ప్రాంతానికి ఆరోగ్య సేవలు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు .ప్రస్తుత సంవత్సరంలో సాధించిన విజయాలను కొనసాగిస్తూ, వచ్చే సంవత్సరం కూడా మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు జిల్లాకు తీసుకురావాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. సేవా భావంతో పనిచేసే వైద్య సిబ్బంది వల్లే ప్రజల నమ్మకం పెరుగుతుందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ రవిబాబు, తాసిల్దార్ దారా ప్రసాద్, ఆసుపత్రుల సూపర్డెంట్లు, వైద్యులు, నర్సులు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి ఉత్సవాలు

**చారకొండ బాబు (ఎన్,హెచ్,ఆర్,సి) ఎన్జీవో**

**మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత విశ్లేషణ**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం నేటి శుభోదయ: సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన జ్యోతీరావ్ గోవిందరావ్ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడు. కాలక్రమేణా పీష్వా పరిపాలనాకాలంలో పూల వ్యాపారం చేయడంవల్ల వారి ఇంటి పేరు పూలేగా మార్పు చెందింది. జోతిరావ్కి సంవత్సరం వయస్సు రాకుండానే తల్లి తనువు చాలించింది. 7 సంవత్సరాల వయస్సులో పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించాడు. తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్ళినప్పటికీ పూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతి రోజూ నిద్రకుపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునే వాడు. జోతిరావు చదువుపట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి ప్రక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జోతిరావ్ తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. ఆయన 1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు. సదాశివ భిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణునితో పూలే పరిచయం జీవితకాల స్నేహంగా మారింది. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు పూలే. జోతిరావు కు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజీ, జార్జ్ వాషింగ్టన్ల జీవిత చరిత్రలు ప్రభావితం చేయడంవల్ల దేశభక్తి,నాయకత్వ గుణాలు అలవాటయ్యాయి. థామస్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది. అమెరికా స్వాతంత్ర్యపోరాటం అతనిని ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వపు విలువలైన స్వేచ్ఛ, సమానత్వం గురించి లోతుగా ఆలోచింపచేసింది. గులాంగిరి, పూణే సత్య సోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, ఛత్రపతి శివాజీ, రాజ్భోంస్లే యాంఛ, విద్యాకాథాతిల్, బ్రాహ్మణ్ పంతోజి మొదలైనవి మహాత్మ పూలే ముఖ్య రచనలు. 13 ఏళ్ళ ప్రాయంలో జోతిరావు 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగింది. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఆయన తన కుటుంబవ్యాపారమైన పూలవ్యాపారం ప్రారంభించాడు. 1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో పూలే, బిసి 'మాలి' కులానికి చెందిన వాడవడం వల్ల కుల వివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపై పోరాడాలని నిశ్చయించుకున్నాడు. కుల విధానంలో ఆయన బ్రాహ్మణులను విమర్శించడమే కాకుండా సమాజంలో వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడు. జ్ఞాన సంపదకు అందరికీ అవకాశం ఇవ్వక పోవడానికి ఆయన అభ్యంతరం తెలిపాడు. బ్రాహ్మణాధిపత్యాన్ని వ్యతిరేకించవలసినదిగా సామాన్యుల్ని ప్రోత్సహించాడు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అంటరానివారికి కూడా బోధించవలసి రావడంతో ఉపాధ్యాయులెవరూ ముందుకు రాలేదు. చివరకు జోతిరావు పులే తనభార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు. పాఠశాల నిర్వహణలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేశాడు. అయినా పట్టు వదలక తన మిత్రులైన గోవింద్, వల్వేకర్ల సహాయంతో పాఠశాలను పునఃప్రారంభించాడు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851-52లో మరో రెండు పాఠశాలలు స్థాపించాడు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడాన్ని పూలే విమర్శించేవాడు. ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్ళి చేయడంవల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యేవారు. వీరు మళ్ళీ వివాహం చేసుకోవడానికి సమాజం అంగీకరించేదికాదు. అందువల్ల వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు. 1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" స్థాపించి, వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అండగానిలిచాడు. దేశంలోనే ఇటువంటి కేంద్రం స్థాపించడం ఇదే మొదటిసారి. 1872లో ఈ కేంద్రంలో జన్మించిన ఒక బ్రాహ్మణ వితంతువు కుమారుణ్ణి పూలే దత్తత తీసుకున్నాడు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటిసంస్కరణోద్యమం. శూద్రులను బ్రాహ్మణ చెర నుండి కాపాడటమే ఈ ఉద్యమ ముఖ్య ఉద్దేశం. ఈ సంస్థ సభ్యులు పురోహితుల అవసరం లేకుండానే దేవుణ్ణి పూజించేవారు. కుల, మత వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించేవారు. వేదాలను పవిత్రంగా భావించడాన్ని పూలే వ్యతిరేకించాడు. విగ్రహారాధనను ఖండించాడు. 1891లో ప్రచురించిన సార్వజనిక్ ధర్మపుస్తక్ మత, సాంఘిక విషయాలపై పూలే అభిప్రాయాలను తెలియచేస్తుంది. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను పూలే విమర్శించాడు. సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించాడు. 1853లో వితంతు మహిళల అనాథ శిశువుల కోసం సేవాసదనం ప్రారంభించాడు. ఈ తరహాలో ఒక భారతీయ హిందువు ఒక సంస్థను ప్రారంభించడం అదే మొదటిసారి. 1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు. 1869లో "పౌరోహిత్యం యొక్క బండారం" పుస్తక రచన చేశాడు. 1877లో సత్యశోధక సమాజం తరపున 'దీనబంధు' వార పత్రిక ప్రారంభించాడు. 1880లో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోఖాండేతో కలసి రైతులను, కార్మికులను సంఘటితం చేసేందుకు ప్రయత్నించాడు. 1873లో 'గులాంగిరి' (బానిసత్వం) పుస్తకం ప్రచురించాడు. దీనిలో బ్రాహ్మణీయ అమానుష సూత్రాలను, శూద్రులు-అతి శూద్రులపై బ్రాహ్మణుల క్రూర వైఖరిని పూలే తులనాత్మకంగా పరిశీలించాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించాడు. 1883లో కల్టివేటర్స్ విప్కార్డ్ (సేద్యగాడి చెర్నకోల) పుస్తక రచన పూర్తిచేశాడు. ఏప్రిల్లో బొంబాయిలో జరిగిన ఒక సమావేశంలో పుస్తకాన్ని వినిపించాడు. 1885లో సత్యసారాంశం ప్రచురించాడు. ఇదే సమయంలో ప్రచురితమైన తన 'హెచ్చరిక' (వార్నింగ్) బుక్లెట్లో ప్రార్థనా సమాజం, బ్రహ్మసమాజం తదితర బ్రాహ్మణీయ సంస్థలమీద తీవ్ర విమర్శలు చేశాడు. 1891లో పూలే రచించిన 'సార్వజనిక్ సత్యధర్మ పుస్తకం' ఆయన మరణాంతరం ప్రచురితమైంది. ఇందులో చాతుర్వర్ణ వ్యవస్థను దుయ్యబట్టాడు. మద్యపానాన్ని వ్యతిరేకించి, 1888లో మున్సిపాలిటీ అధ్యక్షునికి మద్యం షాపులను మూసి వేయవలసిందిగా ఉత్తరం వ్రాశాడు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల సార్వజనిక్ సత్యధర్మ పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించాడు. ప్రతి ఒక్కరికి సమాన స్వేచ్ఛ హక్కును తీర్మానించాడు. సత్యశోధక సమాజం తరపున ప్రారంభించిన 'దీనబంధు' వారపత్రికలో రైతులు కార్మికుల సమస్యలు, బాధలు వివరించేవాడు. శెత్కర్యాచ అస్పోడ్ (కల్టివేటర్స్ విప్కార్డ్) పుస్తకం సామాజిక ప్రాముఖ్యం గలది. భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దార్శనికుడు పూలే. దుర్మార్గమైన కులవ్యవస్థ సమూలంగా నిర్మూలన కావాలని ఆయన కోరుకున్నాడు. ఆయన ఆలోచనలకి, విశ్లేషణకి 'గులాంగిరి' అద్దం పడుతుంది. మనుషుల చుట్టూ బ్రాహ్మణులు చుట్టిన దాస్యపు సంకెళ్ళ నుండి వాళ్ళు విముక్తికావడం, తోటి శూద్రుల నిజపరిస్థితిని బహిర్గతం చేయడం, ఇవి ఏకాస్త విద్యనైనా నేర్చిన శూద్రసహోదరుల కర్తవ్యాలు. ప్రతి గ్రామంలోనూ శూద్రులకు పాఠశాలలు కావాలి. కానీ వాటిలో బ్రాహ్మణ ఉపాధ్యాయులు మాత్రం వద్దన్నాడు. దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాలలాంటి వాళ్ళు అని చెప్పాడు. మహాత్మాపూలే ఆధునిక భారతదేశ సమాజంలో అందరికంటే గొప్ప శూద్రుడు. హిందూ సమాజంలో అగ్రకులాలవారి బానిసలుగా బతుకుతున్న కిందికులాల వారిలో తమ బానిసత్వంపట్ల ఆయన చైతన్యం రగిలించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. దక్షిణాఫ్రికా జాతీయోద్యమ నాయకుడు నెల్సన్ మండేలా భారతదేశ పర్యటనకు వస్తున్న సందర్భంలో ఆ మహనీయునికి సమర్పించాలని నిర్ణయించుకొన్న గౌరవకానుక మహాత్మ పూలే రచించిన మహత్తర గ్రంథం 'గులాంగిరి'. సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషికి ఆయనకు 'మహాత్మ' బిరుదు ఇచ్చారు. దీర్ఘకాల జబ్బుతో బాధపడుతూ నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మ పూలే 1890 నవంబరు 28న కన్నుమూశాడు.



## సామాజిక విప్లవకారుడు పూలే

**బడుగుల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయం...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11,( నేటి శుభోదయ), సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణం లోని అంబేద్కర్ సెంటర్లో సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు చదువు ఒక్కటే ప్రధాన మార్గమని నమ్మిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆ ఆశయ సాధన కోసం కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. పూలే జీవితం నేటి తరానికి గొప్ప మార్గదర్శి అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సామాజిక, ప్రజా సంఘాల నాయకులు వంగ వెంకట్, బొమ్మెర శ్రీనివాస్, చందర్ రావు, లింగేశ్ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్'లో సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్బంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించేందుకు ఆయన పడిన తపనను కొనియాడారు. నేటి తరానికి పూలే జీవితం ఒక మార్గదర్శి అని, ఆయన ఆలోచనలను గ్రామగ్రామాన తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అట్టడుగు వర్గాల విముక్తి కోసం పూలే చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ఆచరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ఎస్ వి రమణమూర్తి, నేరెళ్ల రమేష్, నాయకులు పి సత్యనారాయణాచారి, గుగులోత్ నగేష్, నదీమ్, సోమయ్య, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 200 వ జయంతి ఉత్సవాలు

**బిజెపి పార్టీ కొల్లాపూర్ ఇన్చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు**

**జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారెడ్డి శ్రీధర్ రెడ్డి**

**మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య**



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కొల్లాపూర్ తాలూకా బిజెపి పార్టీ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య, మహిళా సాధికారత కోసం మహాత్మా జ్యోతిబా పూలే చేసిన కృషి వెలకట్టలేనిదని, ప్రముఖ సంఘసంస్కర్త, మహిళా విద్య మరియు దళిత హక్కుల కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించారు. జ్యోతిరావు పూలే జయంతి ప్రత్యేకతలు సామాజిక ఉద్యమం, అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆయన కృషి చేశారు. మహిళా విద్య 1848 సంవత్సరంలో పూణేలో తన భార్య సావిత్రిబాయి పూలతో కలిసి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. సత్యశోధక్ సమాజ్,1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ సత్య అన్వేషకుల సంఘం స్థాపించి సమానత్వం కోసం పోరాడారు. కాబట్టి ఆయన ఆశయ సాధన కోసం అందరూ పనిచేయాలని బిజెపి పార్టీ తాలూకా ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు పేర్కొన్నారు. శనివారం మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ తాలూకా ఇన్చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు హాజరై మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పూలే మహోన్నత సేవలను స్మరించుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సామాజిక సంస్కర్త అని పేర్కొన్నారు. మహిళలకు విద్య అందించడంలో పూలే ముందుండి పోరాటం చేసి తొలి బాలికల పాఠశాలను స్థాపించారని గుర్తుచేశారు. సమాజంలో ఉన్న కులవివక్ష, అన్యాయాలపై ఆయన నిరంతరం పోరాడుతూ సమాన హక్కుల కోసం కృషి చేశారని వివరించారు. మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ పూలే ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ఆయన చూపిన దారిలో నడవడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా చేసుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత పూలే గారి స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలని సూచించారు. విద్య అందరికీ సమానంగా అందాలి అనే లక్ష్యంతో పూలే అనేక పాఠశాలలను స్థాపించడం గొప్ప విషయం అని అన్నారు. భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో మహిళా విద్యాభివృద్ధికి బలమైన పునాది పడిందని గుర్తుచేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు ఆత్మగౌరవం పెంపొందించే దిశగా పూలే ఆలోచనలు ఎంతో ప్రేరణనిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరు పూలే జీవితం నుండి స్ఫూర్తి పొందుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచారు. ఈ సమావేశం లో మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారెడ్డి శ్రీధర్ రెడ్డి, తాలూకా కన్వీనర్ శ్రీనివాస్ యాదవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి శేఖర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ సందు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి సంపత్, గణేష్ రెడ్డి, భగవంతు, కిరణ్ వెంకటన్న, కాలూర్ మాజీ సర్పంచ్ నాగేంద్రం, గూడెం శివ, కోళ్ల ఆంజనేయులు, లింగస్వామి, రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టులో శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయం



హైదరాబాద్, కూకట్పల్లి :: అమెరికాలో నిర్వహించిన నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్2026లో శ్రీ చైతన్య విద్యాసంస్థలు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నాయి. ఈ పోటీలో వరుసగా 15వ సారి ప్రపంచ ఛాంపియన్గా నిలిచినట్లు విద్యాసంస్థల డైరెక్టర్ సీమ తెలిపారు. ఈ సందర్భంగా కూకట్పల్లి జోన్, బాలాజీ నగర్లోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, శాస్త్ర సాంకేతిక రంగాల ప్రాముఖ్యతను వివరించారు. భవిష్యత్తులో అభివృద్ధి చెందడానికి సైన్స్ మరియు టెక్నాలజీపై పట్టు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా మొత్తం 134 విన్నింగ్ ప్రాజెక్టులు ఎంపిక కాగా, భారత్కు 80 అవార్డులు లభించాయి. అందులో శ్రీ చైతన్య విద్యాసంస్థలకే 57 అవార్డులు దక్కడం విశేషం. వీటిలో 6 ప్రాజెక్టులకు మొదటి బహుమతి, 11 ప్రాజెక్టులకు రెండో బహుమతి, 10 ప్రాజెక్టులకు మూడో బహుమతులు లభించాయని తెలిపారు.కూకట్పల్లి1 బాలాజీ నగర్ బ్రాంచ్కు చెందిన జిష్ణు సిద్ధార్థ, రితీష్, విక్టర్, వివాన్, లుహిత్, చందన, ఆశ్రిత, ఆరోన్, రిషి విద్యార్థుల బృందం రూపొందించిన "హ్యూమన్ లైఫ్ సపోర్ట్ అండ్ కేర్ సిస్టమ్ ఇన్ ఏ పర్మినెంట్ స్పేస్ సెటిల్మెంట్" ప్రాజెక్ట్కు గౌరవప్రదమైన వరల్డ్ విన్నింగ్ ప్రైజ్ దక్కింది.పాఠశాల ప్రిన్సిపాల్ సునీల ఈ విజయం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ ఘనత సాధించిన ఏకైక విద్యాసంస్థగా శ్రీ చైతన్య నిలిచిందని పేర్కొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ పద్మజ, కోఆర్డినేటర్ మురళీకృష్ణ, డి. శ్రీనివాస్, సి బ్యాచ్ ఇంచార్జి సంతోష్, ఐపీఎల్ ఇన్చార్జి కిరణ్ కుమార్, ఐకాన్ ఇన్చార్జి దుర్గారావు, వైస్ ప్రిన్సిపాల్ కాంతి, నాసా ఇన్చార్జి సుమలత, సునీత తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ సర్పంచ్ ఆదేశాలతో మిషన్ భగీరథ పైప్ లైన్ లికేజ్,కి మరమ్మతులు

**వెల్జాల్ గ్రామ ప్రజల సమస్యలు తీర్చడమే నా లక్ష్యం! సర్పంచ్ వానరాశి రాములమ్మ**



నేటిశుభోదయ తలకొండపల్లి(ఏప్రిల్ 11)మిషన్ భగీరథ పైప్ లైన్ కు బొక్క పడింది.పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహార్తించడంతో మిషన్ భగీరథ తాగునీరు వృధాగా పోతున్న సంఘటన తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామ శివారులో వెలుగు చూసింది.తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి వచ్చే మిషన్ భగీరథ పైప్ లైన్ కు రాంపూర్ గ్రామ శివారులో బొక్క పడింది.వెల్జాల్ గ్రామనికి రావలసిన మిషన్ భగీరథ నీరు,నాలుగు,ఐదు రోజులు గడుస్తుంన్న అధికారులు పట్టించుకోకపోవడంతో వెల్జాల్ గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ ఆదేశం మేరకు వానరాశి వెంకటేష్ పగిలిపోయిన మిషన్ భగీరథ పైప్ లైన్ ను దగ్గరుండి మిషన్ భగీరథ సిబ్బంతో మరమ్మత్తులు చేసి నీటి సమస్యను పరిష్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు శివ విజయ్ కుమార్, బైరపాక బాలస్వామి,శేఖర్ యాదవ్,శ్రీశైలం,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండల కేంద్రంలో మాధవన్ జీ కాలేజీల్లో ప్రజాపాలన ప్రగతి కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహభరిత స్పందన




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 11:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న మాధవన్ జీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ మరియు మాధవన్ జీ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ కళాశాలల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పూజ్య శ్రీ మాధవన్ జీ గారి ఆశీస్సులతో, తెలంగాణ ప్రభుత్వం మరియు కేఎన్ఆర్ యూనివర్సిటీ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొత్తం 130 మంది విద్యార్థులు పాల్గొని విశేష ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ముఖ్యంగా డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు పలు పోటీలను నిర్వహించారు. అందులో క్విజ్, ఉపన్యాస పోటీలు, చిత్రలేఖనం, వ్యాసరచన వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యం నింపాయి.పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మాధవన్ జీ హాస్పిటల్స్ ఎండీ పి. తరుణ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాధవన్ జీ కాలేజ్ డైరెక్టర్ పి. హరిప్రసాద్, కళాశాల నిర్వహణ అధిపతి సి.హెచ్ అమర్నాథ్, ప్రిన్సిపల్, ఉపన్యాసకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.మొత్తం కార్యక్రమం విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు దోహదపడేలా సాగింది.




## అక్రమ మద్యం విక్రయం బట్టబయలు పహాడీషరీఫ్ పోలీసులు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయం జరుగుతున్నట్లు లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేశారు.ఈ మేరకు క్రైమ్ నంబర్ 189/2026గా తెలంగాణ ఎక్సైజ్ చట్టం సెక్షన్ 34(ఎ) కింద కేసు నమోదు చేయబడింది.సబ్ఇన్స్పెక్టర్ వి.లక్ష్మయ్య ఆధ్వర్యంలో పోలీస్ బృందం పహాడీషరీఫ్లోని అక్బర్ ఫంక్షన్ హాల్ ఎదుట ఉన్న సుభాష్ కిరాణా షాప్పై దాడి నిర్వహించారు.ఈ దాడిలో కలివాల నరేష్ (50 సంవత్సరాలు) అనే వ్యక్తి అనుమతి లేకుండా అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించారు.మధ్యవర్తుల సమక్షంలో నిర్వహించిన తనిఖీలలో క్రింది మద్యం సీజ్ చేయబడింది:గుడ్ ప్రెస్టీజ్ విస్కీ (180 మి.లీ) 12 బాటిళ్లు ఆఫీసర్స్ చాయిస్ విస్కీ (90 మి.లీ) 20 బాటిళ్లు ఐబి (90 మి.లీ) 15 బాటిళ్లు మొత్తం: 47 బాటిళ్లు (సుమారు 7.2 లీటర్లు) దర్యాప్తులో భాగంగా నిందితుడు వైన్ షాపుల నుండి మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు వెల్లడైంది.నిందితుడిని అదుపులోకి తీసుకుని,సీజ్ చేసిన మద్యాన్ని పంచనామా నిర్వహించి భద్రపరిచారు.నమూనాలను రసాయన పరీక్షల కోసం పంపించారు.పహాడీషరీఫ్ పోలీసులు అక్రమ మద్యం విక్రయాలు,రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని,ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.ఇన్స్పెక్టర్ ఆఫ్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్.

## వికారాబాద్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహణ




వికారాబాద్ 11ఏప్రిల్ నేటి శుభోదయ :ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జ్యోతిరావుపూలే 199వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాట్లాడిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహనీయులలో అగ్రగణ్యులని తెలిపారు. మహిళలకు విద్య అందించాలనే సంకల్పంతో పాటు శూద్రులు, పీడిత వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న కుల వివక్ష, అజ్ఞానం, అన్యాయాలను ఎదుర్కొనేందుకు విద్యే ప్రధాన ఆయుధమని పూలే చూపించిన మార్గం నేటి యువతకు ఆదర్శమని అన్నారు.ప్రస్తుత కాలంలో కూడా అసమానతలు కొనసాగుతున్న నేపథ్యంలో వాటి నిర్మూలన కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కుల మతాల పేరుతో దేశాభివృద్ధి సాధ్యం కాదని, సామాజిక సమానత్వం సాధించాలంటే ప్రతి ఒక్కరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించడంతో పాటు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, దీపక్, అనిల్, సందీప్, చందు తదితరులు పాల్గొన్నారు.

## పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో. .హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, 11-04-2026 తేదీన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరామ్ కాలనీలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. లక్ష్మీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో, సెక్టార్ ఎస్ఐ శ్రీ లక్ష్మయ్య మరియు జెడ్సీసీ హరి చందన సమన్వయంతో నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో శ్రీరామ్ కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు వివిధ రకాల సైబర్ మోసాల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా : నకిలీ లింకులు మరియు మోసపూరిత ఫోన్ కాల్స్ (బ్లాక్ మెయిలింగ్ స్కామ్లు సహా)ఓటీపీలు, పాస్వర్డ్లను ఇతరులతో పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు సోషల్ మీడియాలో అపరిచితులతో పరిచయాలు, ముఖ్యంగా వీడియో కాల్స్ ద్వారా జరిగే సెక్స్టార్షన్ మోసాలు ఆన్లైన్ ఉద్యోగాలు, రుణాలు, బ్యాంకింగ్ మోసాలు డిజిటల్ అరెస్ట్ స్కామ్లు ల గురించి అవగాహనా కల్పించారు ఈ అవగాహన కార్యక్రమంలో వాస్తవ ఉదాహరణలతో ప్రజలకు వివరించి, మోసగాళ్లు ఎలా అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారో తెలియజేశారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే గోల్డెన్ అవర్లోనే సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలి లేదా 1930 హెల్ప్లైన్ నంబర్కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. పహాడీషరీఫ్ పోలీసులు ప్రజలను సైబర్ నేరాల నుండి రక్షించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్ కు బుద్ధి చెప్తాం

**రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం**

**హ్యాట్రిక్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి జన్మదిన సందర్భంగా**

**ఇబ్రహీంపట్నం కౌన్సిలర్ పీఠాన్ని కైవాసం చేసుకున్న బిఆర్ఎస్**



ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కడానికి కృషి చేసిన మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి)

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 11:ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఇటీవల గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు సర్పంచులను సన్మానించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే,రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డిఆధ్వర్యంలో ఈరోజు బొంగ్లూర్ లోని ప్రమిద గార్డెన్స్ లో నిర్వహించిన లిఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ భవిష్యత్ రథసారథి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లను,సర్పంచులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ దండెం రాంరెడ్డి పెద్ద అంబర్ పేట్ డివిజన్ నుండి పెద్ద ఎత్తున సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి పాల్గొన్నారు



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కౌన్సిలర్ పీఠాన్ని దక్కించుకున్నబిఆర్ఎస్ పార్టీ అదేవిధంగా నియోజకవర్గ సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విస్తృత సాయి సమావేశంలో కేటీఆర్ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా సైన్స్ మ్యూజియం కు ఎంపికైన త్రివేణి ప్రాజెక్ట్ ను అభినందించిన డిఈఓ



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాల కి సంబంధించిన సైన్స్ ప్రాజెక్ట్ జిల్లా సైన్స్ సెంటర్లో ఇవాళ ప్రదర్శించడం జరిగింది. శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్, అదనపు కలెక్టర్ శ్రీజ అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనిల చేతుల మీదుగా ప్రారంభించబడిన సైన్స్ మ్యూజియం లో త్రివేణి ప్రాజెక్టు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రాజెక్టు గతంలో స్టేట్ ప్రాజెక్టు కి ఎంపిక అయినట్లుగా గైడ్ టీచర్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా పంట వ్యర్థాల ద్వారా ఉత్పత్తి అయ్యే రసాయనాలని ఉపయోగించి ఫార్మా రంగానికి సంబంధించిన ఉత్పత్తులను తయారుచేసి కాలుష్యాన్ని తగ్గించవచ్చు అని తెలియజేసే ఈ ప్రాజెక్టును అత్యంత ఉత్సాహంగా తిలకించిన జిల్లా విద్యాశాఖ అధికారి సంబంధిత గైడ్ టీచర్ సుధాకర్ ను , విద్యార్థి హరిచరణ్ ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి విద్యార్థిని విద్యార్థులను, గైడ్ టీచర్ ను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ అభినందించడం జరిగింది. అలాగే తమ పాఠశాల ప్రాజెక్టును సైన్స్ మ్యూజియంలో ప్రదర్శించినందుకు డీఈవో కి పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేశారు.

## అభివృద్ధి అంటే శంకరన్న.. శంకరన్న అంటే అభివృద్ధి

**అభివృద్ధికి కేరాఫ్ గా మారిన శంకరన్న**

**నియోజకవర్గంలో 3,000/-వేల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 11 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి అంటే శంకరన్న.. శంకరన్న అంటే అభివృద్ధి అని షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు అంటున్నారని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గంలో సమస్య ఉందని తెలిస్తే వెంటనే స్పందించి పరిష్కారమయ్యే వరకు వదిలిపెట్టని వ్యక్తి మన అందరికీ ప్రియతమ నాయకుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రేషన్ కార్డ్స్,ఇందిరమ్మ ఇండ్లు,ఉచిత బస్సు,గృహజ్యోతి,గ్యాస్,సిసి రోడ్లు,పేదలకు సన్నాబియ్యం, రైతులకు రుణమాఫీ,అండర్ డ్రైనేజ్ పనులతో దూసుకుపోతున్నారని ఆయన అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేస్తే 3,000 ఇండ్లు పూర్తి చేసిన ఘనత శంకరన్నకే దక్కుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు డబల్ రోడ్లు,కనెక్టింగ్ రోడ్లు మంజూరు చేశారని చెప్పారు.డబల్ రోడ్ల పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు.ప్రతి గ్రామానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని చెప్పారు.

## సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి,

**సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే గారి 200 జయంతి సందర్భంగా**

**వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు**

**వెంకటేష్ గారు ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు**



వనపర్తి జిల్లా నేటి శుభోదయ :నేడు మహాత్మ శ్రీ జ్యోతిబాపూలే గారి జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో శ్రీ జ్యోతిబా పూలే గారి 200 జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ గారు ప్రభుత్వ అధికారులు వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ ద్యారపోగు వెంకటేష్ చిట్యాల వెంకటేష్ పాల్గొని మహాత్మ జ్యోతిబా పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అణగారిన వర్గాల సామాజిక న్యాయం, మహిళా విద్య కోసం వారు చేసిన విశేష కృషి అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.సామాజిక సాధికారత కోసం పూలే గారి స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడి అండగా నిలిచిన పోరాటయోధుడు విద్య ద్వారానే సామాజిక అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు అని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ కళాకారులు కుల సంఘాల నాయకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నార

# ఖమ్మంలో కార్పొరేట్ పేరుతో ఆసుపత్రుల దందా

**- రోగులపై భారీ భారం, చిన్న జబ్బుకే పెద్ద బిల్లులు**

**- అవసరం లేని టెస్టులతో దోపిడీ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల వైఖరిపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైద్యం పేరుతో అమాయక ప్రజలను ఆర్థికంగా దోచుకుంటూ ప్రాణాలతో వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిన్న జబ్బుతో ఆసుపత్రులకు వెళ్లిన రోగులను కూడా పెద్ద సమస్యగా చూపించి అవసరం లేని పరీక్షలు, స్కాన్లు చేయిస్తూ వేల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. రోగుల పరిస్థితి సాధారణంగానే ఉన్నప్పటికీ ప్రమాదకర స్థితిగా చూపిస్తూ ముందే భయపెట్టి చికిత్స ప్రారంభించడం కార్పొరేట్ ఆసుపత్రుల్లో సాధారణంగా మారిందని రోగుల బంధువులు చెబుతున్నారు. ఈ భయంతో రోగులు డాక్టర్లు చెప్పిన ప్రతి పరీక్షకు ఒప్పుకోవాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. అదేవిధంగా అనేక ఆసుపత్రులు తమకు అనుబంధంగా ఉన్న ల్యాబ్‌ల్లోనే టెస్టులు చేయాలని, తమ ఫార్మసీల్లోనే మందులు కొనాలని రోగులను బలవంతం చేస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. బయట చేసిన టెస్టులను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల రోగులపై అదనపు భారం పడుతోంది. వేలాది రూపాయలు వసూలు చేస్తున్నప్పటికీ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం గమనార్హం. రోగులతో వచ్చిన వారికి కూర్చునేందుకు సరైన ఏర్పాట్లు లేకపోవడం, భోజనం చేయడానికి సైతం సౌకర్యాలు లేకపోవడం పార్కింగ్ సమస్యలు వంటి ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. గంటల తరబడి వేచి ఉండాల్సి రావడం కూడా రోగులకు అసౌకర్యంగా మారింది. దీంతోపాటు ఆసుపత్రి సిబ్బంది, నర్సులు రోగులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. సరైన సమాచారం ఇవ్వకపోవడం, అవసరానికి మించి ఆలస్యం చేయడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యం పేరుతో అమాయక ప్రజల ప్రాణాలు, జేబులు రెండింటినీ ఖాళీ చేస్తూ యాజమాన్యాలు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### జబ్బు చిన్నది, బిల్లు లక్షల్లో

సాధారణ జ్వరంతో వెళ్లిన రోగిని కూడా సీరియస్ కేస్ గా చూపించి భయపెట్టడం కార్పొరేట్ ఆసుపత్రుల్లో సాధారణంగా మారింది. అవసరం లేని స్కాన్లు, రక్త పరీక్షలు, ప్యాకేజీలు పేరిట వేల నుంచి లక్షల వరకు బిల్లులు కట్టిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరణ భయంతో డబ్బులు తీసుకుంటున్నారు అని బాధితులు కన్నీళ్లు పెడుతున్నారు.

### రోగి కాదు, కస్టమర్ గా చూస్తున్న ఆసుపత్రులు

వైద్య సేవలు అందించాల్సిన ఆసుపత్రులు ఇప్పుడు పూర్తిగా వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయనే విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. రోగిని చూడకముందే బిల్లింగ్,అవసరం లేని టెస్టులు బలవంతంగా ఐసీయూలో అవసరం లేకున్నా అడ్మిట్ చేయడం డిశ్చార్జ్ ఆలస్యం చేసి బిల్లులు పెంచడం చేస్తున్నారని, డబ్బు ఉన్నవారే బ్రతకాలి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారనీ అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### - మా ల్యాబ్, మా మెడిసిన్ మాఫియా

కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులు తమకు అనుబంధంగా ఉన్న ల్యాబ్‌లు, ఫార్మసీల్లోనే టెస్టులు, మందులు కొనాలని రోగులను బలవంతం చేస్తున్న సంఘటనలు అనేకం జరిగాయి. బయట చేసిన టెస్టులను పూర్తిగా తిరస్కరించడం, తమ ల్యాబ్‌ల్లోనే అధిక ధరలకు పరీక్షలు చేయించడం, తమ మెడికల్ షాపుల్లోనే మందులు కొనాలని ఒత్తిడి చేయడం ఆ మందులు ఇతర షాపులలో లభించకపోవడం ఇది ఒక వ్యవస్థీకృత దందాగా మారిందని ఆరోపణలు ఉన్నాయి.

### - సౌకర్యాలు జీరో, వసూళ్లు హీరో

వేల, లక్షలు వసూలు చేస్తున్నప్పటికీ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. డబ్బు తీసుకునేటప్పుడు ఫైవ్ స్టార్ సౌకర్యాల్లో మాత్రం జీరో అంటూ ప్రజలు మండిపడుతున్నారు. డాక్టర్‌ను కలవాలంటే ముందుగా నర్సులు, రిసెప్షన్ సిబ్బంది దగ్గరే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోగులపై అరుస్తూ మాట్లాడటం సరైన సమాచారం ఇవ్వకపోవడం గంటల పాటు లైన్లో నిలబెట్టడం ఇవి సాధారణంగా మారిపోయాయని బాధితులు చెబుతున్నారు. ముందే భయపెట్టి చికిత్స అంటూ మానసిక దాడికి పాల్పడుతున్నారనీ, రోగి పరిస్థితి సాధారణంగానే ఉన్నా పెద్ద ప్రమాదం ఉంది అంటూ ముందే భయపెట్టి చికిత్స ప్రారంభించడం కార్పొరేట్ ఆసుపత్రుల కొత్త ట్రెండ్‌గా మారిందని ఆరోపణలు అనేకం ఉన్నాయి. ఈ పరిణామాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. కేవలం తనిఖీలు చేస్తున్నట్టు చూపించడం తప్ప, కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైఖరి తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. కేవలం పేరుకే తనిఖీలు చేస్తూ తాము ఉన్నామంటూ అప్పుడప్పుడు కనిపించటం లో




అంతర్యం ఏమిటో వారికే తెలియాలి. ఫిర్యాదులపై చర్యలు లేవు కార్పొరేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు శూన్యం. ఎవరిని కాపాడుతున్నారు?అనే ప్రశ్నలు ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని, ఈ దందాను కట్టడి చేయకపోతే ప్రజలు మరింతగా దోపిడీకి గురవుతారని ఆందోళన వ్యక్తమవుతోంది.

# ప్రతి పేద కుటుంబ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వ భరోసా

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- తిరుమలాయపాలెం మండలంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ, రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**




ఖమ్మం, తిరుమలాయపాలెం, అక్షిత మీడియా ::: ప్రతి పేద కుటుంబ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వ భరోసా కల్పిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి తిరుమలాయపాలెం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన (12) మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, (137) మంది లబ్ధిదారులకు మొత్తం 41 లక్షల 73 వేల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అలాగే పాలేరు నియోజకవర్గంలోని (331) మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని ప్రతి పేద వ్యక్తికి భరోసా, భద్రత కల్పిస్తున్నదని తెలిపారు. పేద కుటుంబాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరగలేదని, కానీ తమ ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. త్వరలో రెండో దశతో పాటు మూడో, నాలుగో దశల ఇందిరమ్మ ఇళ్లను కూడా అమలు చేస్తామని అన్నారు. రైతుల కోసం రైతు భరోసా అమలు చేస్తున్నామని, రైతు రుణమాఫీ 2 లక్షల వరకు అమలు చేశామని, సన్న వడ్లకు అదనంగా 500 రూపాయల బోనస్ కూడా ఇస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కడా తగ్గించకుండా, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు అందజేసినట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మీ పథకం కొనసాగుతూ మెరుగ్గా అమలు అవుతోందని, సిఎంఆర్ఎఫ్ చెక్కులు నిరంతరంగా అందిస్తున్నామని అన్నారు. పేదల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో కమ్యూనికేషన్ చాలా ముఖ్యమని తెలిపారు. ఈ నేపథ్యంలో సంక్షేమ శాఖ అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేసినట్లు తెలిపారు. ఈ స్మార్ట్ ఫోన్లను సమర్థవంతంగా వినియోగించుకుని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.



ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు అవుతున్నాయని, లబ్ధిదారుల ఎంపికలో నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సమయానికి సహాయం అందేలా అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. అనంతరం మంత్రి హైదర్సాయిపేట గ్రామంలో ఒక కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో హైదర్సాయిపేట నుండి పడమటి తండ (వయా దర్గా) వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. హైదర్సాయిపేట పరిసర ప్రాంతాల్లో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 10 పనులు 36 కోట్ల 50 లక్షలతో పనులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డీపీఓ రాంబాబు, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల జనగణన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ -11, నేటి శుభోదయ:హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల జనగణన కార్యక్రమాన్ని కచ్చితత్వంతో, సమగ్రంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని సుల్తానాబాద్ పురపాలక సంఘం లో జరుగుతున్న జనగణన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మాట్లాడుతూ.....హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు సంబంధించి ఫిజికల్ వెరిఫికేషన్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. పట్టణంలోని ల్యాండ్‌మార్క్‌లు, పాఠశాలలు, దేవాలయాలు, కార్యాలయాలు తదితర గుర్తులను బ్లాక్ వారీగా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.హౌస్ లిస్టింగ్ బ్లాక్‌కు సంబంధించిన వివరాలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి డిప్యూటీ తహసిల్దార్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లిలో విద్యుత్ వెలుగులు

**సర్పంచ్ శేఖర్ యాదవ్ ప్రత్యేక చొరవ**

**విద్యుత్ కష్టాలకు 'శేఖర్' ప్రత్యేక దృష్టి,జూలపల్లిలో వెలుగుల పండగ!**



నేటిశుభోదయ:తలకొండపల్లి తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామ సమగ్ర అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తూ, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న జూలపల్లి సర్పంచ్ కదారి శేఖర్ యాదవ్ మరోమారు తన సేవాతత్పరతను చాటుకున్నారు.గ్రామంలో లో-వోల్టేజ్ సమస్య లేకుండా చేసేందుకు ఆయన ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.బి సి కాలనీలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్,గత కొంతకాలంగా బీసీ కాలనీలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుండటాన్ని గుర్తించిన సర్పంచ్,తక్షణమే స్పందించారు.ఆమన్గల్ విద్యుత్ కార్యాలయానికి స్వయంగా వెళ్లి,అధికారులతో మాట్లాడి అదనంగా (25కే, వి), విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను (కరెంటు బుడ్డి) మంజూరు చేయించారు.క్షేత్రస్థాయిలో ఉండి పనులను పర్యవేక్షిస్తూ, విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు.సమస్య ఏదైనా.. పరిష్కారం అయ్యే వరకు విశ్రమించను. జూలపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని తెలిపారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఘన నివాళులు అర్పించిన నిజామాబాద్ నగర డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 11 నేటి శుభోదయ :శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 200 జయంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ లో నిజామాబాద్ నగర కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆ మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వినాయక నగర్ లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ.... మహాత్మా జ్యోతిబా పూలే భారతీయ సామాజిక విప్లవ పితామహుడు,మహిళా విద్య,దళితుల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంస్కర్త.ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు.సత్యశోధక్ సమాజ్ ద్వారా కుల వివక్షకు వ్యతిరేకంగా,సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారని తెలిపారు.విద్య యొక్క ప్రాముఖ్యత గురించి "చదువు లేకపోతే జ్ఞానం నశిస్తుంది,జ్ఞానం లేకపోతే నీతి నశిస్తుంది,నీతి లేకపోతే వికాసం నశించిపోతుంది,వికాసం లేకపోతే సంపద నశిస్తుంది,సంపద లేకపోతే అణగారిన వర్గాలు నాశనమవుతాయి.కాబట్టి విద్య చాలా ముఖ్యం" అని ఆయన నొక్కి చెప్పారని అన్నారు.మహిళా సాధికారత కొరకు మహిళలు విద్యావంతులు కాకుండా సమాజం అభివృద్ధి చెందదని పూలే బలంగా విశ్వసించారు.వారిని సామాజిక సంకెళ్ల నుండి విముక్తి చేయడానికి విద్యే మార్గమని చాటారు.కుల వ్యవస్థ మనుషుల మధ్య గోడలు కడుతుందని,అంటరానితనం నిర్మూలించాలని ఆయన కోరారు.సమానత్వం,సోదరభావంతో కూడిన సమాజం కోసం పోరాడారు.సత్యశోధక్ సమాజ్ ను 1873లో స్థాపించిన ఈ సమాజ్ ద్వారా కుల రహిత,అణచివేత లేని సమాజ స్థాపనకు కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్,జిల్లా డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,డిసిసి కోశాధికారి భక్తవత్సలం,డిసిసి ఉపాధ్యక్షులు కొడపు శరత్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,ఏఐసిసి కోఆర్డినేటర్ గన్ రాజ్,కార్పొరేటర్ ప్రవీణ్,కార్పొరేటర్ మనోహర్,వినయ్,లవంగ ప్రమోద్,సంగం సాయిలు,దాత్రిక భాస్కర్,కోనేరు సాయికుమార్,ముల్గురి గణేష్,స్వప్న,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో
## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చిన రిజిస్ట్రార్ విద్యాసాగర్**



రాజేంద్రనగర్,ఏప్రిల్11(నేటి శుభోదయ):మాహత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈ రోజు ఘనంగా నిర్వహించారు.రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సి హెచ్ విద్యాసాగర్ జ్యోతిబాపూలే చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు.ఆయనతోపాటు విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు బోధన,బోధనేతర సిబ్బంది,అవుట్సోర్సింగ్ ఉద్యోగులు జ్యోతిబాపూలేకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ..అనగారిన వర్గాలకు విద్యనే ఆస్తి అని నమ్మి విద్యావ్యాప్తికి కృషి చేసిన గొప్ప సామాజికవేత్త జ్యోతిబాపూలే అని అన్నారు.అనేక అనాగరిక కట్టుబాట్లతో విద్యకు నోచుకోని బాలికలు,మహిళల విద్య కోసం పునాది వేసి బాలికల కోసం ప్రత్యేక పాఠశాల స్థాపించిన మహనీయుడని రిజిస్ట్రార్ విద్యాసాగర్ కొనియాడారు.జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగించడమే మనం ఆ మహానుభావునికి ఇచ్చే మహోన్నత నివాళి అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం,విద్య కోసం కృషి చేసిన గొప్ప దార్శనికుడు,జ్యోతిబాపూలే అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ,ఉన్నతాధికారులు,బోధన,బోధనేతర సిబ్బంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా అక్షరాస్యతకు జ్యోతిబా పూలే ఎనలేని కృషి

**అసమానతలను వ్యతిరేకించిన గొప్ప వ్యక్తి..**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా..**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 11 నేటి శుభోదయ :మహిళా అక్షరాస్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు.జ్యోతి బా పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మహిళల కోసం సతీమణి సావిత్రి భాయి పూలే తో కలిసి మొట్టమొదటి పాఠశాలను నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.సమాజంలో సమానత్వం,విద్య,న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహాయోధుడు అని తెలిపారు.ప్రధానంగా మహిళల విద్యకు ఆయన చేసిన సేవలు అపూర్వమైనవని పేర్కొన్నారు.అణగారిన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతో సత్యశోధక్ సమాజాన్ని స్థాపించారని గుర్తు చేశారు.ఒక మహానుభావుడిని గుర్తు చేసుకోవడం మాత్రమే కాదని,ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం అందరి బాధ్యత అన్నారు.ప్రధాని మోదీ కూడా మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ప్రజలను మభ్యపెడుతుందన్నారు.ఇప్పటివరకు ఎలాంటి ప్రణాళిక రూపొందించకుండా మోసం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్,కార్పొరేటర్లు జ్యోతి మురళి,మల్లేష్ యాదవ్,బెల్లాల్ శశాంక్,జగదీష్ కులకర్ణి,బంటు ప్రీతి ప్రవీణ్,శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే
## 199 జయంతి వేడుకల్లో తోకల శ్రీనివాస్ రెడ్డి నివాళి




రాజేంద్రనగర్,ఏప్రిల్ 11(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లో ఎస్సీ,ఎస్టీ,బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు,ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతి సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆ మహనీయునికి విగ్రహానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అందరికీ మహతా జ్యోతి రావు పూలే జయంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సంఘసంస్కర్తగా,సామాజికవేత్తగా,సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసి..కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి,రచయిత మహాత్మా జ్యోతి రావు పూలే అని ఆయన సేవలను కొనియాడడం జరిగింది.మనమందరం ఆయన లక్ష్యాలకు ఆశయ సాధనకు వారి సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని ఈ సందర్భంగా అందరికీ సూచించడం జరిగింది.రాజేంద్రనగర్ సర్కిల్ జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు కే హరినాథ్,మహిళా అధ్యక్షురాలు కే సుజాత,రాష్ట్ర మహిళా జనరల్ సెక్రెటరీ డి మాలతి,రాజేంద్రనగర్ మండల్ మహిళా ప్రెసిడెంట్ మాధవి,చంద్రయన్గుట్ట సర్కిల్ మహిళా ప్రెసిడెంట్ లావణ్య,వైస్ ప్రెసిడెంట్ శిరీష,అరుణ,డి ప్రసాద్,చేకూరి అనిల్,జయరాం జై భీమ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోల్కొండ రాజు,జనరల్ సెక్రెటరీ ఎడ్ల కాడి సూర్యం,తలారి చిన్న రమేష్,అమర్ రెడ్డి,శంకర్ రెడ్డి,దళిత బహుజన నాయకులు,స్థానిక కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**పూలే స్ఫూర్తితో సమ్మెను ఉధృతం చేస్తాం**

**సిఐటియు జిల్లా సభ్యులు బూడిద గణేష్**



మంథని, ఏప్రిల్-11, నేటి శుభోదయ: మంథని ఎన్ పీడీసీఎల్ డిఈ కార్యాలయం ముందు సమ్మె శిబిరం వద్ద మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లు ఆన్ మాండు,పీస్ రేట్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులు అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలు తీసుకుంటూ కుటుంబాలని పోషించుకుంటున్నారని వీరిని కనీసం ఉద్యోగులుగా చూడడం లేదని విమర్శించారు విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందిస్తున్న విద్యుత్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని అన్నారు అత్యవసర పరిస్థితుల్లో రాత్రింబవళ్లు సమాజ క్షేమం కోసం పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని లేని పక్షంలో జ్యోతిబాపూలే జయంతి స్ఫూర్తితో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్ బాబు, రవి విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 11 నేటి శుభోదయ :శనివారం ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి రాంచంద్ర పల్లి,గుత్ప,కల్లెడ గ్రామలలో ఇటీవల చనిపోయిన బీజేపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని అందించారు.అలాగే ఏవైనా సమస్యలు ఉంటే పార్టీ పరంగా గాని,వ్యక్తిగతంగా గాని సాయపడతాను అని ఆయన అన్నారు.గుత్ప గ్రామంలో ఇటీవల ఇల్లు కాలిపోవడంతో ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం ఇప్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలూరు మండల బిజెపి అధ్యక్షుడు సూర శ్రీకాంత్,బీజేవైఎం మండల అధ్యక్షుడు అజయ్,కల్లెడ సర్పంచ్ సుస్మిత ప్రళయతేజ్,బిజెపి మండల ఉపాధ్యక్షుడు అరుణ్,జనరల్ సెక్రెటరీ హరీష్,సుభాష్,మాజీ ఎంపీటీసీలు గంగాధర్,గంగారం తదితరులు పాల్గొన్నారు.



## పచ్చని పోలాలను మింగేసున్న ఇంజనీరింగ్ అధికారులు

**- కాలువల నిర్మాణం పేరుతో చిన్న, సన్న కారు రైతులకు కుచ్చు టోపీ**

**- బంధు ప్రీతే తోనే మేలు చేసిన వైనం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో 16 వ డివిజన్ లో అండర్ డ్రైనేజ్ కాలువల నిర్మాణం పేరుతో ప్రజలను భయాందోళనలకు గురి చేసింది. ఆ ప్రాంతంలో ఉన్న ఇండ్ల యాజమాన్యం, చిన్న, సన్న కారు రైతులకు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు పచ్చని పోలాలను మింగేసున్న ఇంజనీరింగ్ అధికారుల తీరు పట్ల తీవ్ర విమర్శలు చోటు చేసుకున్నాయి. కాలువల నిర్మాణం పేరుతో చిన్న,సన్న కారు రైతుల భూమిని లాగేసుకుంది. ఈ ప్రాంతంలో భూస్వాముల భూములకు సైతం రక్షణ కవచం గా బంధు ప్రీతే తోనే మేలు చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. ఈ భూముల వ్యవహారంలో కార్పొరేటర్, కొందరు భూస్వామ్యలకు కొమ్ము కాసే విధంగా వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలకు తావు ఇస్తోంది. ఇక్కడ కేవలం ఇంజనీరింగ్ అధికారులు గుగూల్ మ్యాప్ పేరుతో హద్దులు తమ పరిధిలో లేదు అని చెప్పడం కొసమెరుపు. ఇదంతా ఎక్కడ రూపు కల్పన చేసారో తెలియనిది కాదు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓ అధికారిని తమ చెప్పుచేతల్లో ఉంచుకుని అధికార పార్టీ నేతలు, కార్పొరేటర్ ప్రమేయంతో ఆ అధికారిని తమకు నచ్చిన రీతిలో కాలువ నిర్మాణ డిజైన్ చేసిన విధానం పై పలు అనుమానాలకు తావిచ్చింది. తమకు నచ్చిన రీతిలో కాలువ నిర్మాణ డిజైన్ ను మార్చుకొని ఇదే డిజైన్ అని ఇండ్ల యాజమాన్యం, చిన్న,సన్న కారు రైతులకు కుచ్చు టోఫీ పెట్టడం చూస్తే పలు అనుమానాలకు తావు ఇస్తోంది. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం ఈ అంశంపై మాట్లాడక పోవటం వెనుక పలు అనుమానాలకు తావు ఇస్తోంది. నియోజకవర్గ ప్రజలపై ఎంత అభిమానం ఉందో అర్థం చేసుకోవచ్చు. కేవలం తమ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యూహాలు, ప్రతి వ్యూహాలను అమలు చేస్తూ పెదలకు, చిన్న, సన్న కారు రైతులకు చేసిన నష్టాన్ని అంచనా వేయడం ఎవరి వల్ల కాదు మరి. ఆ భూములను నమ్ముకుని దశాబ్దాలుగా వ్యవసాయం చేసుకుంటూ తమ జీవితాన్ని సాగిస్తున్న రైతులపై పిడుగు పాటుగా వ్యవహరించిన తీరు పట్ల తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి సంఘటనలకు పాలుపడిన సంఘటనలు మంత్రి తుమ్మల హయాంలో జరగలేదు. మరి ఇప్పుడు ఇలా వ్యవహరించడం ఏమిటి అని రాజకీయ విశ్లేషకుల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే రైతులకు, ఇండ్ల యాజమాన్యానికి మేలు చేసే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.



## మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు గ్రహీతను
## సన్మానించిన ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్

**బీసీ హక్కుల పోరాట యోధునికి అరుదైన గౌరవం దక్కింది**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 11 నేటి శుభోదయ :నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం మోతే గ్రామానికి చెందిన 2002 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన బీసీ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ను 2026 ఏడాదికి గాను ప్రతిష్టాత్మక మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సలెన్స్ అవార్డును శుక్రవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో అందజేశారు.ఇట్టి కార్యక్రమానికి ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,వ్యవస్థాపకులు,ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్,ఈరవత్రి రాజశేఖర్ పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డు గ్రహీత చిరంజీవులుని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.బీసీ హక్కుల పోరాటానికి కృషి చేస్తున్న ఆయనకు మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డు దక్కడం అభినందనియమని అన్నారు.రాబోయే రోజులలో బహుజనులు రాజ్యాధికారం కోసం ఆయన చేస్తున్న కృషి ఎంతో గొప్పదని,రాబోయే రోజుల్లో ఆయనకు మరిన్ని గొప్ప పదవులు దక్కాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వి.హనుమంతరావు,బిఆర్ఎస్ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి,బిసి మేధావుల ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

**మహానీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి**

**ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 11 ఆర్మూర్ నేటి శుభోదయ :శనివారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీరామ కాలనీ లో గల ఈ ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ.... మహానీయుడు జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.విద్య యొక్క ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా పెంపొందించి సమాజాన్ని మార్చి,విద్య లేకపోతే మనుగడ లేదని అందరి హృదయాల్లో స్ఫూర్తి నింపిన మహానీయులు అన్నారు.ఆ రోజుల్లో కుల వివక్షత,మత వివక్షత,లింగ వివక్షతలను రూపుమాపి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచిన మహనీయుని ఆశయాల మేరకు మనమందరం నడిచిన నాడే ఆయనకు ఘన నివాళులు అర్పించిన వారి మైతమన్నారు.బహుజనులు రాజకీయంగా ఎదగాలన్న ఆయన ఆశయాల స్ఫూర్తిగా రాబోయే రోజులలో రాజకీయ దిశగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కుంద రాంప్రసాద్,క్రాంతి,అంబాల ధర్మవీర్,సైఫ్,జగదీష్,నీలం శ్రీనివాస్,రాజు,భాస్కర్ తదితరులు పాల్గొని మహనీయులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## మహనీయులు చూపిన బాటలో రాష్ట్ర ప్రభుత్వం పాలన

**ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**

**కులాల కుళ్ళును పెకిలించిన సంఘసంస్కర్త పూలే**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 11 నేటి శుభోదయ :కులాల కుళ్ళును పెకిలించిన మహనీయుడు జ్యోతిరావు పూలే ఆశయ సాధన దిశగా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తూ.. మహనీయులకు నిజమైన నివాళులర్పిస్తుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు.అనంతరం ఆ మహనీయుడు చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ....సమాజంలో పెట్రేగిపోయిన కులాలు,అంటరానితనం నిర్మూలనకు జ్యోతిరావు పూలే విశేష కృషి చేశారన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆ మహనీయుడు చేసిన కృషి నేటితరానికి స్ఫూర్తిదాయకమన్నారు.బాలికలకు విద్యను అందించాలన్న ఉద్దేశంతో సావిత్రిబాయి పూలే తో కలిసి బాలికల పాఠశాలను ప్రారంభించి బాలికల విద్యాభివృద్ధికి పూలే దంపతులు బాటలు వేశారని తెలిపారు.ఆ మహనీయుడి స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని గుర్తుచేశారు.మహనీయుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ.. వారికి నిజమైన నివాళులర్పించడం జరుగుతుందన్నారు. మహనీయులు తలపెట్టిన పోరాటాలు నేటితరానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని వారి విగ్రహాలు ఏర్పాటు చేయడంతో పాటు అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని చెప్పారు.పూలే దంపతుల సిద్ధాంతాలకు అనుగుణంగా బాలికల విద్య, అంటరానితన నిర్మూలన,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు మునిపల్లి సాయిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మాజి నరేష్,మోహన్,హన్మండ్లు,అగ్గు భోజన్న,ప్రతాప్,శ్యామ్ సన్,సురేందర్ రెడ్డి,సంజీవ్ టెడ్డి,రాజేశ్వర్,సోమనాథ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో
## గోషా మాల్ జిల్లా ప్రభరి వై శ్రీధర్ ఘన నివాళి




రాజేంద్రనగర్,ఏప్రిల్11(నేటి శుభోదయ):భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ లో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు బండారి బాలకృష్ణ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోల్కొండ,గోషా మాల్ జిల్లా ప్రభరి వై శ్రీధర్ విచ్చేశారు.వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఏప్రిల్ 11 1927 మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఒక మాలి కుల పూల వ్యాపారి కుటుంబంలో జన్మించారు.ఆయనకు13 ఏళ్ల వయసులోనే సావిత్రిబాయి పూలేతో వివాహం జరిగింది.వీరు దేశంలోనే మొదటి భార్యాభర్తలుగా స్త్రీ విద్యా కోసం కృషి చేశారు.కుల వ్యవస్థ,బ్రాహ్మణ ఆధిపత్యం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడారు.1873 సెప్టెంబర్ 24న కుల రహిత సమాజ స్థాపన రక్షణగా సత్యశోధన సమాజం ఏర్పాటు చేశారు.నేటి యువత మహాత్మ జ్యోతిబాపూలేని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాపర్తి రాకేష్ గౌడ్,రాఘవేంద్ర చారి,క్రాంతి కుమార్,ఈ వేణుగోపాల్ గౌరీదేవి,డి రాజ్ కుమార్ యాదవ్,డి పర్వతాలు యాదవ్,డి వెంకటేష్ యాదవ్,సరితా రెడ్డి,బి గోపాల్,అజయ్,కవిత తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి రావు పూలే సామాజిక విప్లవ కారుడు

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్**




అశ్వారావుపేట ఏప్రిల్ 11 (నేటి శుభోదయ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం జ్యోతి రావు పూలే చేసిన సేవలు భారత సమాజాన్ని మార్పు వైపు నడిపించాయి అని, అందుకే ఆయ నను "సామాజిక విప్లవకారుడు"గా పేరొందారని సీఐటీయూ జిల్లా ఉ పాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నా రు.ఆయనజయంతి ని పురస్కరిం చుకొని శనివారం నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లో ని మూడు రోడ్ల ప్రధాన కూడలి లో ని ఆయన విగ్రహానికి పూలమాల వేసినివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాతూ సామాజిక అ సమానతలు కు వ్యతిరేకంగా మ హిళల ఆత్మ గౌరవాన్ని పెంచే దిశ గా ఉద్యమాలు ను నిర్మించిన దిశా లి మహాత్మ పూలే ఆని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ స భ్యులు మురహరి రఘు, హమాలి యూనియన్ నాయకులు హను మంతరావు రాంబాబులు పాల్గొ న్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

### కావడిగుండ్లలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు




అశ్వారావుపేట ఏప్రిల్ 11 ( నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంమండల వ్యాప్తంగా పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచు కుని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు అశ్వారావుపేట మండలం కావడి గుండ్ల గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శనివారం కావడిగుండ్ల సెంటర్‌లో సర్పంచ్ బాడిశ లక్ష్మణ రావు ఈ చలివేంద్రాన్ని ప్రారంభిం చి, ప్రజలకు మంచినీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూవి వేసవి తాపం దృ ష్ట్యా ప్రజలు, ప్రయాణికులు ఇబ్బం ది పడకుండా నిత్యం మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తె లిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదుపా యాన్ని వినియోగించుకోవాలని కో రారు. వేసవిలో వడదెబ్బ తగల కుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని ఈసందర్భంగా ఆయ న సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కణితి జగ్గయ్య, మ డకం రాజులు, కంగాల గంగరాజు తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై కేశంపేటలో అవగాహన జాగృతి

### వ్యసనాలకు చెక్ పెట్టే దిశగా అధికారుల చర్యలు




కేశంపేట, నేటి శుభోదయ :ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాదకద్రవ్యాల వినియోగ నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ నికిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ. రవిచంద్రకుమార్ రెడ్డి, సీఐ నరహరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిని మానసికంగా బానిసగా మార్చి, కుటుంబాలను ఆర్థికంగా మరియు సామాజికంగా దెబ్బతీస్తుందని తెలిపారు.వ్యసనాలకు లోనైన వారికి ప్రత్యేకంగా రిహాబిలిటేషన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని, అక్కడ సరైన చికిత్స తీసుకుంటే అలవాట్లను అధిగమించవచ్చని సూచించారు. పోలీస్ శాఖ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ద్వారా మాదకద్రవ్యాల రవాణాను అడ్డుకుంటున్నామని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం ఇవ్వాలని సీఐ నరహరి కోరారు.దేశంలో కొన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్నదని, ముఖ్యంగా యువత, విద్యార్థులు దీని బారిన పడటం




ఆందోళనకరమని అధికారులు తెలిపారు. సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేస్తేనే ఈ సమస్యను ఎదుర్కోవచ్చని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, మహిళా కార్యకర్తలు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రభుత్వ పాఠశాలకు.కార్పొరేట్ స్థాయి క్రేజ్ - ఎమ్మెల్యే జారే





అశ్వరావుపేట ఏప్రిల్ 11 (నేటి శుభోదయ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంత్వరలో జరగనున్న డిగ్రీ పరీక్షల నేపథ్యంలో ఎమ్మెల్యేజారె ఆదినా రాయణఅశ్వరావుపేట నియోజ కవర్గం దమ్మపేట మండలంలోని అంకంపాలెం గ్రామంలోని తెలంగా ణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకు ల బాలికల డిగ్రీ కాలేజి సందర్శిం చారు అనంతరం విద్యార్థినులతో ముచ్చటిస్తూ వారి చదువు, మౌలి క సదుపాయాలు,ఆహారపు సదు పాయాలపై ఆరా తీశారు.బాలికలు ఆనందంగా చదువుకుంటూ అధ్యా పకుల మార్గదర్శకత్వంలో విద్యను సొంతం చేసుకుంటున్నారని చెప్ప డం హర్షణీయమని పేర్కొన్నారు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డైట్ మె నూ అమలవుతున్నందుకు సంతో షంగా ఉందని తెలిపారు,తరగతి గదులు, వంటశాలపై సమీక్ష చేసి, విద్యార్థినులు నిర్బంధాలు లేకుం డా ఉత్తమంగా అభ్యసించేలా చూ డాలని సూచించారుగురుకులాలు విద్యాలయాలు బాలికల ప్రగతికి ప్రతీకలు. ప్రతి బాలిక భవిష్యత్తుకు వెలుగు నింపేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు ఈ కా ర్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయ కులుకాక రమేష్ గారు, గ్రామ శాఖ అధ్యక్షులు వాడేవెంకటరావు ఉపా ధ్యాయ బృందం,విద్యార్థినులు త దితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 11 నేటి శుభోదయ :శనివారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రభుత్వ హాస్పిటల్ నిజామాబాద్ ని విజిట్ చేసి అక్కడ ఉన్నటువంటి ప్రాబ్లమ్స్ పైన సూపరిండెంట్ శ్రీనివాస్,డిఎంఅండ్హెచ్ఓ లతో చర్చించడం జరిగింది.దీంట్లో భాగంగా గతంలో హాస్పిటల్ లో జరిగిన ఆత్మహత్యలకు సంబంధించి,తదుపరి ఆత్మహత్యలను నివారించడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు,అదేవిధంగా హాస్పిటల్లో పార్కింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సీసీ కెమెరాలు ఏర్పాటు,తదితర సమస్యలపై సూపరిండెంట్ తో సవివరంగా చర్చించడం జరిగింది.అలాగే గతంలో జరిగిన చిన్నపిల్లల అపహరణలు కావచ్చు,హాస్పిటల్ ఆవరణలో షెడ్ల కింద చనిపోతున్న అనాధలకు సంబంధించిన విషయం కావచ్చు,బయట వ్యక్తులు పార్కింగ్ ఏరియాలో పార్క్ చేసి వెళ్తున్న వెహికల్ లను కట్టడి చేసే విషయాలను,తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సవివరంగా చర్చించడం జరిగింది.అదేవిధంగా హాస్పిటల్ బయట ఉన్నటువంటి షాప్స్ వలన హాస్పిటల్ లోపలికి రావాల్సిన అంబులెన్సులకి ఇబ్బంది అవుతున్న విషయం సూపరింటెండెంట్ సీపీ దృష్టికి తీసుకురావడం జరిగింది.దీనిపై సిపి తగిన చర్యలు తీసుకోబడతాయి అని చెప్పి వివరించడం జరిగింది.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలోని 34, 35, 36 డివిజన్లలో రూ.199 లక్షలతో బ్రహ్మంగారి గుడి అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు. 33, 34, 36 డివిజన్ వాసుల పరిసర ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, మార్కెట్ పై ఆధారపడి ఉన్న కుటుంబాలకు సౌకర్యాల మెరుగుదల లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్ కు బుద్ధి చెప్తాం

**రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం**

**ముఖ్య అతిథి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**మాజీ మంత్రి సబితేంద్రారెడ్డి**

**మాజీ మంత్రి సబితేంద్రారెడ్డి**

**హ్యాట్రిక్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి జన్మదిన సందర్భంగా**

**ఇబ్రహీంపట్నం చైర్మన్ పీఠాన్ని కైవాసం చేసుకున్న బిఆర్ఎస్**



ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కడానికి కృషి చేసిన మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి) ఇబ్రహీంపట్నం (నేటి శు భోదయ)ప్రతినిధి ఏప్రిల్ 11:ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఇటీవల గెలుపొందిన బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు సర్పంచులను సన్మానించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే,రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డిఆధ్వర్యంలో ఈరోజు బొంగ్లూర్ లోని ప్రమిద గార్డెన్స్ లో నిర్వహించిన లిఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ భవిష్యత్ రథసారథి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లను,సర్పంచులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ దండెం రాంరెడ్డి పెద్ద అంబర్ పేట్ డివిజన్ నుండి పెద్ద ఎత్తున సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు,కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి పాల్గొన్నారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కౌన్సిలర్ పీఠాన్ని దక్కించుకున్నబిఆర్ఎస్ పార్టీ అదేవిధంగా నియోజకవర్గ సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విస్తృత సాయి సమావేశంలో కేటీఆర్ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

**- రాష్ట్ర నాయకులు పుల్లయ్య**

అశ్వారావుపేట ఏప్రిల్ 11 (నేటి శుభోదయ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ఈ నెల 23 నుంచి 25 వరకు జిల్లా కేంద్రం అయినకొత్తగూడెంలో నిర్వ హించే ఏఐకేస్ అనుబంధ తెలం గాణ రైతు సంఘం 3వ రాష్ట్ర మ హాసభలను విజయవంతం చేయా లని ఈ సంఘం రాష్ట్ర నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య పార్టీ రైతాం గానికి,సంఘ శ్రేణులకు పిలుపుని చ్చారు.ఈ మహా సభలు విజ యా న్ని కాంక్షిస్తూసంఘం ఏర్పాటుఅయి 90 ఏళ్ళు అయిన సందర్భంగా శని వారం మండలంలోని పండువారి గూడెం లో సంఘ పతాకాన్ని ఆవి ష్కరించి, మహా సభలు ప్రచార క రపత్రాలను విడుదల చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై నిరంతరం పో రాడుతూ, వ్యవసాయ రంగాన్ని ర క్షించటానికి కృషి చేస్తున్న అఖిల భారత కిసాన్ సభ కు అనుబంధం గా తెలంగాణ రైతు సంఘం పని చేస్తుందని అన్నారు.ఈ సంఘం రాష్ట్ర 3వ మహాసభలు ఏప్రిల్ 23, 24,25 తేదీలలో కొత్తగూడెం పట్ట ణంలో జరుగుతున్నందున ఈ మ హాసభల జయప్రదానికి హార్థిక, ఆ ర్థిక సహకారాన్ని అందించి విజయ వంతం చేయవలసిందిగా తెలంగా ణ రైతు సంఘం విజ్ఞప్తి చేసారు.భారతదేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుండి బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి, జమీందారీ, జాగీర్దారుల కు వ్యతిరేకంగా రైతాంగానికి అండ గా నిలబడి రైతాంగ హక్కుల కో సం పోరాటాన్ని కొనసాగిస్తున్న అ ఖిలభారత కిసాన్ సభ, నేడు కేం ద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన వ్యవ సాయ చట్టాలకు వ్యతిరేకంగా రై తాంగానికి మద్దతుగా పోరాడుతు న్నది అన్నారు.వ్యవసాయాన్ని కా ర్పొరేట్లకు అప్పజెప్పాలని చూస్తు న్న బిజెపి ప్రభుత్వ విధానాలని ఎండగట్టి వ్యవసాయాన్ని రక్షించ టం కోసం, డిల్లీ కేంద్రంగా 13 నెలల పాటు మూడు నల్ల చట్టాలకు వ్య తిరేకంగా రైతాంగాన్ని సమీకరించి పోరాడి విజయం సాధించినది అ ఖిల భారత కిసాన్ సభ. ప్రభుత్వం తాత్కాలింగా వెనుక్కు తగ్గినా రై తాంగానికి ప్రమాదం పొంచే ఉంద ని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో రైతాంగం ప్రధానంగా స్వామినాథ న్ కమిషన్




సిఫార్సులు ప్రకారం మద్దతు ధర, పంటలకు భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తుంటే, కేంద్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా కార్పొరేట్ అను కూలమైన పసల్ బీమా పథకాన్ని తీసుకొచ్చి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది అని, దేశంలో పండే ప త్తికి గిట్టుబాటు ధర లేకుండా చేసి, విదేశీ పత్తిపై ఉన్న సుంకాలను ఎ త్తివేసి భారత పత్తి మార్కెట్ను కేం ద్ర ప్రభుత్వం దెబ్బతీసి రైతాంగాన్ని నష్టపర్చింది. మరోవైపు వ్యవసా య కార్మికులు పోరాడి సాధించు కున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టా న్ని రద్దుచేసి వికసిత్ భారత్ జిరా మ్జి పేరుతో కొత్త చట్టాన్ని తీసు కొ చ్చి 26 కోట్ల మంది గ్రామీణ పేదల ఉపాధిని దెబ్బ తీసింది అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నా లుగు లేబర్ కోడ్లుగా విభజన చేసి కార్మిక హక్కులను కాల రాసింది. ఈ నేపథ్యంలో రైతాంగ సమస్యల తో పాటు గ్రామీణ పేదలు మరి యు కార్మిక హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు నిర్మిస్తున్నది రైతు సంఘం. అలాగే కార్పొరేట్ అను కూలమైన నూతన విత్తన బిల్లును తీసుకువచ్చి దేశంలో అమలులో ఉన్న విత్తన చట్టాన్ని రద్దు చేసింది, దీని వలన రైతాంగం తీవ్రంగా నష్ట పోతుంది. నూతన విద్యుత్ సవర ణ చట్టం పేరుతో పార్లమెంట్లో కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. స్మార్ట్ మీట ర్లు పెట్టి ప్రజలకు ఉన్న సబ్సిడీల ను ఎత్తివేసి సుమారు లక్ష కోట్ల రూ పాయలు వినియోగదారుల పైన భారం వేసే విధంగా ప్రభుత్వం అ డుగులు వేస్తుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 1962 అణుశక్తి చట్టాన్ని, 2010 అణునష్టానికి, పౌ ర బాధ్యత చట్టాన్ని రద్దుచేసి కా ర్పొరేట్ కంపెనీలకు అనుమతించే నూతన చట్టాన్ని తీసుకురావడం వల్ల ప్రజల ఆరోగ్యాలను, పర్యావ రణాన్ని దెబ్బతీస్తుంది.మన రా ష్ట్రంలో రైతాంగ ప్రధాన సమస్యలై న గిట్టుబాటు ధర, బీమా సౌక ర్యం, బోనస్, రైతు భరోసా, రైతు బీమా, బ్యాంకు రుణాలపై నిరం తరం రైతు సంఘం పోరాడుతుం ది. రాష్ట్రంలో ప్రాజెక్టులను ప్రాధా న్యత క్రమంలో నిర్మించి తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం కోసం పో రాడుతున్నది తెలంగాణ రైతు సం ఘం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలకు సీ తారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ప్రతి ఎకరానికి నీరు అందించాలని గత రెండు సంవత్సరాలుగా పోరా డుతున్నది. తెలంగాణ రైతు సం ఘం. కావున భవిష్యత్ కార్మిక, కర్ష క, ప్రజా పోరాటాలకు మద్దతుగా ఈ మహాసభల జయప్రదానికి ప్రముఖులు. మేధావులు, రైతు శ్రేయోభిలాషులు హార్థిక, ఆర్థికంగా భాగస్వాములు కావాల్సిందిగా కో రారు.ఈ కార్యక్రమంలో వ్యవ సా య కార్మిక సంఘం నాయకులు చిరంజీవి,మడకం గోవింద రావు, దుర్గా రావు,సీసం రాము, నాగే శ్వరరావు, బాబు రావు, సోమరా జు లు పాల్గొన్నారు.



## ఖమ్మం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మత్తు వ్యసన నిర్మూలన సలహా కేంద్రం ప్రారంభం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో మత్తు వ్యసన నిర్మూలన సలహా కేంద్రం ను శనివారం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా మద్యపానం, మత్తు పదార్థాల అలవాట్లకు గురైన వారికి సలహా సేవలు, చికిత్స సహాయం, పునరావాస మార్గదర్శకత్వం అందించబడుతుందని తెలిపారు. అదేవిధంగా, ఈ కేంద్రం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి, ముఖ్యంగా యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడం లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆయన మత్తు వ్యసనం గురించి మాట్లాడుతూ మత్తు పదార్థాలను పదే పదే వినియోగించడం వల్ల శరీరం, మనసు వాటిపై ఆధారపడే స్థితిని మత్తు వ్యసనం అంటారని, ఇది క్రమంగా ఆరోగ్యాన్ని




దెబ్బతీస్తుందని తెలిపారు. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు, మానసిక అస్థిరత, కుటుంబ కలహాలు, సామాజిక సమస్యలు ఏర్పడతాయని వివరించారు. ఒకసారి ఈ అలవాటు ఏర్పడితే దాన్ని విడిచిపెట్టడం కష్టం అవుతుందని, కాబట్టి ప్రారంభ దశలోనే నివారణ చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మత్తు నియంత్రణ, నియమ నిబంధనల బలోపేత దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించబడింది. ఇందులో డ్రగ్స్, మద్యపానం ఆరోగ్యానికి హానికరమని, వాటి వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయని తెలియజేశారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నుండి నర్సింగ్ విద్యార్థులు, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నుండి వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే వైద్య సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నరేందర్, మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ సౌమ్య మిశ్రా, ఔషధ పరిశీలకుడు అనిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల విజేతలకు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా మత్తు వ్యసనాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైన ముందడుగు పడింది.



## సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: బైరవునిపల్లి గ్రామం గ్రంథాలయ ఆవరణం లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి బహిరంగపల్లి గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ పెద్దపాక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే మహారాష్ట్ర రాష్ట్రంలో పూణే పట్టణంలో 1927 ఏప్రిల్ 11న జన్మించారు.ఈ దేశంలో ఉన్న నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ సమాజామాజం కోసం అనునిత్యం ఉద్యమాలు చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే. వెనకబడిన జాతులకు విద్యా చాలా అవసరం అని చెప్పి పాఠశాలలు ఏర్పాటు మహిళా విద్య కోసం కృషి చేసినటువంటి గొప్ప మహాత్ముడు అని, ఈ దేశంలో సత్యాన్వేషణ జరగాలని 1873 వ సంవత్సరంలో సత్యశోధకు సమాజం స్థాపించి ఈ సంస్థలో అన్ని కులాల వారు ఉండే విధంగా సత్యాన్ని అన్వేషించే ప్రజలందరి కోసం పోరాటం చేసినటువంటి గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గండు సైదులు పెద్దపాక రామదాసు పోలంపల్లి శ్రీను బచ్చలకూర ముత్తయ్య 8 వార్డ్ మెంబర్ పెదపాక నాగేశ్వరరావు పెద్దపాక వెంకటేశ్వర్లు పెద్దపాక నారాయణ సుజేశ్వరరావు కళాకారుడు పెదపాక విజయ్ నూక లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## డ్రగ్స్ కు బానిసైన వారికి జి జి హెచ్ లో చికిత్స కేంద్రం ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 11 నేటి శుభోదయ :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ కు బానిసైన వారికి చికిత్స కేంద్రాన్ని (డి అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ) ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిజామాబాద్ లోని రెండవ అంతస్తులో కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య చేతులమీదుగా ప్రారంభించినట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తెలియజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య మాట్లాడుతూ....విద్యార్థి దశ నుండే మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు క్రమశిక్షణతో పెంచాలని,పాఠశాలలు,కళాశాలలో ఉపాధ్యాయులు అధ్యాపకులు మత్తుపదార్థాల కు,వ్యసనాలకు అలవాటు పడకుండా అవగాహన కలిగించాలన్నారు.డ్రగ్స్ ను కానీ,ఆల్కహాల్ ని గాని ఏ రూపంలో తీసుకున్న ఎంత మొత్తంలో తీసుకున్న డ్రగ్స్ ప్రివెన్షన్ ఆక్ట్ ప్రకారం చట్ట వ్యతిరేకం అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఫార్మసీ కాలేజ్,మెడికల్ కాలేజ్ లలో డ్రగ్స్ పై వివిధ అంశాలతో నిర్వహించిన వ్యాసరచన,క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సిపి సాయి చైతన్య,డీఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ



మాట్లాడుతూ..యువత డ్రగ్స్ కు బానిస కావడం వారి భవిష్యత్తుకు సవాల్ గా మారుతున్నదని,మహిళలు ఎటువంటి మత్తు పానీయాలకు డ్రగ్స్ కు అలవాటు కాకుండా జాగ్రత్త పడుతూ వారి కుటుంబాలను డ్రగ్స్ కు అలవాటు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.జి జి హెచ్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ....ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో టి డి అడిక్షన్ సెంటర్ ప్రారంభించడం వల్ల యువతకు సకాలంలో చికిత్స అందించడం వారిని తిరిగి మల్ల జనజీవన స్రవంతిలో సాధారణ ఆరోగ్యవంతులుగా మార్చడంతో వారు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ ప్రొఫెసర్ డాక్టర్ నాగమోహన్,పిఓఎన్సిడి డాక్టర్ వెంకన్న,డిస్ట్రిక్ట్ సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ,డాక్టర్ రాజేందర్,డ్రగ్ ఇన్స్పెక్టర్స్ శ్రీకాంత్,శ్రీలత,నర్సింగ్ సూపర్డెంట్ చంద్రకళ,వైద్య కళాశాల సిబ్బంది,విద్యార్థులు,నర్సింగ్ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతులను తుంగలో త్రొక్కి,అతిక్రమించి వీధి వ్యాపారులపై జులుం



రాజేంద్రనగర్,ఏప్రిల్ 11(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ప్రభుత్వ నిర్ణయము మేరకు,సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కమిషనర్ హేమంత్,నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణ మోహన్ ఆధ్వర్యములో20 బృందాల మునిసిపల్ అధికారులు,సిబ్బంది సహకారముతో 16 జె.సి.బీ వాహనాలతో నార్సింగి సర్కిల్ పరిధిలోనీ మణికొండ,నెక్నంపూర్ డివిజన్ లలో ఫుట్ పాత్ ఆక్రమణలపై ఉక్కు పాదం మోపడం,పనిలో పనిగా పార్లమెంటు చట్టాన్ని,తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ ఆర్డర్ ను తుంగలో త్రొక్కి,అతిక్రమించి వీధి వ్యాపారులపై జులుం చేస్తు నిత్యవసర వస్తువులు,కూరగాయలను కూడా అమ్మకుండా చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించడం ఎంతవరకు సమంజసం అని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు అధికారులను నిలదీస్తున్నారు.గత సంవత్సరం ఏప్రిల్ నెలలో ఈ విషయమై వీధి వ్యాపారస్తుల వద్ద తాయి బజార్ పేరిట డబ్బులు వసూలు చేయ వద్దని తెలంగాణ రాష్ట్ర అత్యుత్తమ న్యాయ స్థానమును ఆశ్రయించగా అందుకు అనుగుణంగా ముందుకు సాగడం జరిగినదని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు తెలియ జేసినారు.వీధి వ్యాపారస్తుల మరియు స్థానిక ప్రజల మేలు కోరి పలుమార్లు సమీకృత సమగ్ర మార్కెట్ కట్టాలని,అంతవరకు కనీసం వీధి వ్యాపారస్తుల అమ్మకపు వస్తువుల విక్రయ ప్రాంతం వెండింగ్ జోన్ లను ఏర్పాటు చేయాలని పలు మార్లు సంబంధిత అధికారులకు పిర్యాదు చేసినను స్పందన కరువైనదనీ ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు దుయ్య బట్టారు.అసలు విషయానికి వస్తే గత



మణికొండ మునిసిపల్ కౌన్సిల్ పాలకుల నిర్ణయాలని అప్పటి అధికారులు తూచా తప్పకుండా అమలు పరచడం వలన ఈ దుస్తితి ఏర్పడిందని అప్పుడేమో ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండి ప్రజలకు ఇబ్బందికరం అవుతుందని తెలిసినను తమాషా చూస్తూ ప్రోత్సహించి నారని,ఇప్పుడు కండ్లు తెరిచి ప్రజా సంక్షేమ కార్యక్రమము పేరుతో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తున్నారని,ఇబ్బందులకు గురి అయిన వ్యాపారస్తులు మాట మాత్రంగా తొలగించే ముందు మాకు తెలియ పరస్తూ కాస్త సమయం ఇస్తే మేమే స్వచందముగా మాకు సంబంధించిన విలువైన సైన్ బోర్డు లను తొలగించే వారమని తమ ఆవేదనను వ్యక్త పరిచడమైనది.ఇకపోతే పనిలో పనిగా ఔటర్ రింగ్ రోడ్డు అపర్ణా జెనాన్ నుండి మర్రిచెట్టు వరకు బుల్కాపూర్ నాలా కబ్జా చేస్తూ కట్టిన కట్టడాలను కూడా తొలగిస్తే బాగుండేదని కూడా ప్రజానీకం తమ అభిప్రాయాలను తెలియ చేస్తున్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే ఒక స్ఫూర్తి ప్రదాత:నర్సింహ్మారెడ్డి



రాజేంద్రనగర్,ఏప్రిల్11(నేటి శుభోదయ):మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ జూనియర్ కాలేజీ గేటు ఎదురుగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించిన కన్యగారి నర్సింహ్మారెడ్డి సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..సామాజిక విప్లవకారుడు,అణగారిన వర్గాల ఆశాజ్యోతి,మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని జరుపుకోవడం ఎంతో గర్వకారణం సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు,కుల వివక్ష,అజ్ఞానం అనే చీకట్లను తొలగించి,జ్ఞాన దీపాన్ని వెలిగించిన మహానుభావుడు ఆయన. ఆయన గురించి మనం ఎంత చెప్పుకున్నా తక్కువే పూలే,చెప్పినట్లు "విద్య లేనిదే ఏదీ సాధ్యం కాదు" ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి అప్పట్లో కఠిన పరిస్థితులను ఎదుర్కొని మరి స్త్రీ విద్య కోసం పోరాడారు.నేడు మనం ఆ అడుగుజాడల్లో నడుస్తూ,మన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప గౌరవం మనుషులందరూ సమానమేనని,కుల,మతాల పేరుతో జరిగే వివక్ష సమాజానికి శాపమని ఆయన బలంగా నమ్మారు సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం 'సత్యశోధక్ సమాజ్' ద్వారా ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిపోయింది.మహిళలు కేవలం గడప దాటడమే కాదు,సమాజ గమనాన్ని మార్చగలరని ఆయన నిరూపించారు.వితంతు వివాహాలను ప్రోత్సహించడం,మహిళా విద్యావ్యాప్తి కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ మనకు ఆదర్శం మహాత్మా పూలే కేవలం ఒక వ్యక్తి కాదు,ఆయన ఒక ఆలోచనా విధానం.సమాజంలో మార్పు రావాలంటే మనం కేవలం ఆయన గురించి మాట్లాడితే సరిపోదు.ఆయన చూపిన మార్గంలో,అణగారిన వారికి అండగా నిలవడం,అందరికీ సమాన అవకాశాలు కల్పించడం,విద్యను ప్రోత్సహించడం ద్వారా ఆయన కలలు గన్న "సమసమాజం" వైపు మనం అడుగులు వేయాలి ఈ జయంతి సందర్భంగా,మనం కూడా సమాజ రుణం తీర్చుకోవడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జె విజయ్ ఆనంద్ గౌడ్,మండల కౌన్సిల్ సభ్యులు జె.సదానంద గౌడ్,మధు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి వచ్చిన సైన్స్ మ్యూజియం

-- ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా సైన్స్ మ్యూజియం అండ్ సైన్స్ సెంటర్‌ను శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు శిలాఫలకాన్ని ఆవిష్కరించి మ్యూజియం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ బాల బాలికలు శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇలాంటి సైన్స్ మ్యూజియంలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు, ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడానికి ఈ జిల్లా సైన్స్ మ్యూజియం ఒక వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే, మ్యూజియంలో ఏర్పాటు చేసిన ప్రాయోగిక నమూనాల ద్వారా శాస్త్ర సూత్రాలను సులభంగా అర్థమయ్యే విధంగా రిసోర్స్ పర్సన్ టీచర్లు విద్యార్థులకు వివరణ ఇవ్వాలని సూచించారు. ఈ మ్యూజియం ద్వారా



విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం మరింతగా పెంపొందించబడాలని ఉపాధ్యాయులను కోరారు . ఈ సైన్స్ మ్యూజియం ఖమ్మం జిల్లాలో విద్యా అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనున్నదని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిరంతర పర్యవేక్షణ, స్ఫూర్తినిచ్చే వారి గైడెన్స్ వల్లనే ఇది సాధ్యమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మేయర్ నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామోహన్ రావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు వచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హార్వెస్ట్ విద్యా సంస్థల అధినేత రవి మారుత్ (దాత) జిల్లా విద్యాశాఖ కార్యాలయం అధికారులు, శ్రీనివాసరావు, శ్రీధర్ బాబు, సెక్టోరియల్ అధికారులు రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, రూబీ పంకజం, ప్రవీణ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు శైలజాలక్ష్మి, రాములు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, బయోలాజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు శ్రీనివాస రావు, వెంకటేశ్వర్లు, రామారావు, ఫిజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు ఆదిత్య కుమార్, హనుమా, ఆదిశేషు, నవీన్ కుమార్, మనోరమ, జుబేదా, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## 'మహిళలు నాయకులుగా ఎదగాలి'




హైదరాబాద్: మహిళలు నాయకత్వ స్థానాల్లోకి రావడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా అన్నారు. మహిళలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములుగానే కాకుండా నాయకత్వ స్థానాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.

'హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్'.. మేనేజ్‌మెంట్ గురించి నగరంలోని అన్ని రంగాల వ్యక్తులకు, విద్యార్థులకు, కార్పొరేట్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వారి సామర్థ్యాన్ని పెంచేందుకు రకరకాల ప్రోగ్రామ్స్ నిర్వహిస్తోంది. 2025-26 సంవత్సరానికి 'మేనేజ్‌మెంట్ ఇన్ ఏఐ ఎరా' అనే థీమ్‌తో పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

ఈ నేపథ్యంలో హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్ ఎంఏ) ఆధ్వర్యంలో ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏఐఎంఏ) అనుసంధానంతో నారీ శక్తి గురించి 'ఎమర్జ్' పేరిట హైదరాబాద్ బేగంపేట్‌లోని హోటల్ టూరిజం ప్లాజాలో శనివారం భారీ సదస్సు నిర్వహించారు. 'వుమెన్ డెవలప్‌మెంట్ నుంచి వుమెన్- లీడ్ డెవలప్‌మెంట్' అనే థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ.. 'వుమెన్ డెవలప్‌మెంట్' అంటే మహిళల భాగస్వామ్యం మాత్రమే కాదు.. మహిళలు కార్యక్రమాల్లో పాల్గొనేవారుగానే కాకుండా, లీడర్‌షిప్ పొజిషన్లలోకి వచ్చి కార్పొరేట్ వ్యవస్థలో గానీ, వ్యాపార రంగంలో గానీ ముందుకు రావాలని తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆల్వాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. 'గతంతో పోలిస్తే ప్రస్తుతం మహిళల ప్రాతినిధ్యం అన్ని రంగాల్లో పెరుగుతుండగా, కొత్త తరం మరింత ఉత్సాహంతో ముందుకు వస్తోంది. ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, స్టార్టప్‌లలో మహిళలు విశేషంగా రాణిస్తున్నారు. దేశంలో ఈ దిశగా తెలంగాణ ముందంజలో ఉంది. ఇలాంటి సదస్సులు మహిళలకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయి ' అని పేర్కొన్నారు. గత తరంతో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి. గత తరం చూస్తే మహిళలు నాయకత్వం లేదా కార్పొరేట్ రంగంలో కొద్దిమంది మాత్రమే ఉండేవారు. కానీ ఇప్పుడు వారి తదుపరి తరం కూడా ముందుకు వస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా మహిళలు కేవలం పాల్గొనడం మాత్రమే కాకుండా ఉన్నత విద్యలో రాణించడం, పోటీ పరీక్షలు ఎదుర్కోవడం, అన్ని రంగాల్లో ముందుకు సాగడం జరుగుతోంది. ముఖ్యంగా స్టార్టప్‌లలో కూడా మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. 'కుర్చీయే కాదు.. కుర్చీని షేక్ చేసేలా మహిళలు ముందుకొస్తున్నారు.. దేశంలో ఈ విషయంలో తెలంగాణ ముందంజలో ఉంది. ఇటువంటి ప్రాంతంలో ఇటువంటి సదస్సులు మహిళలకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి' అని చెప్పారు. అనంతరం కామినేని ఆస్పత్రుల సీవోవో గాయత్రి కామినేని మాట్లాడుతూ.. నాయకత్వం అంటే కేవలం పదవిలో ఉండటం కాదని, మార్పును తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఫ్యూచరిస్టిక్ సిటీ డైరెక్టర్ కరుణ గోపాల్ మాట్లాడుతూ.. ఎంట్రప్రెన్యూర్‌షిప్ వైపు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ వ్యవస్థలోనూ వ్యాపార రంగంలోనూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అవకాశాలను గుర్తించి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

## జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన ఎమ్మెల్యే బొండా ఉమా

విజయవాడ, ఏప్రిల్ 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయం) ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు శనివారం సింగ్ నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో సెంట్రల్ నియోజకవర్గ బీసీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు హాజరై, ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన చేసిన సేవలను స్మరించుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. దేశంలోని బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు.సమాజంలో వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలని ఆయన అప్పట్లోనే గొప్ప ఆశయాలను ప్రతిపాదించారని పేర్కొన్నారు. ఆ మహనీయుడి ఆలోచనలు భవిష్యత్ తరాలకు చేరవేయడం అత్యంత అవసరమని అన్నారు.ఈ ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలను అమలు చేయడంలో కట్టుబడి ఉందని, ముఖ్యంగా బీసీ వర్గాల అభ్యున్నతి కోసం అన్ని రకాలుగా చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం, స్థానిక సంస్థల్లో ప్రాధాన్యత ఇవ్వడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నామని వివరించారు.ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీ బీసీలకు రాజకీయ ప్రాధాన్యత పెంచడంలో ముందంజలో ఉందని చెప్పారు. పార్లమెంట్ నుండి రాజ్యసభ, అసెంబ్లీ వరకు అన్ని స్థాయిలలో బీసీలకు అవకాశాలు కల్పించబడుతున్నాయని తెలిపారు, అలాగే జడ్పిటిసి, ఎంపీటీసీ, కార్పొరేషన్లలో కూడా తగిన ప్రాతినిధ్యం కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.ఇటీవల బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని అసెంబ్లీలో తీసుకువచ్చి అమలు చేశామని, ఈ చర్యలు బీసీ వర్గాల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయనిఈ సందర్భంగా బీసీ సోదరులు, సోదరీమణులు అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. వారి ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు, జ్యోతిరావు పూలే ఆశయ సాధనలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, సెంట్రల్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఇప్పిలి రామ్మోహన్ రావు, సింగం.వెంకన్న, పిరియా.సోమేశ్వరరావు.నాగరాజు, బంగారు నాయుడు, మరక శ్రీనివాసరావు, లబ్బా వైకుంఠం, బెజవాడ తిరుపతి, కొడాలి.వంశీ, డోల. జనార్ధన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో ఆగిన హైడ్రా కూల్చివేతలు



హైదరాబాద్: హైడ్రాకు బిగ్ ఝలక్ తగిలింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలో చేపట్టిన భారీ ఆపరేషన్‌ను ఆపేయాలంటూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో కూల్చివేతలను నిలిపి వేసి హైడ్రా అధికారులు వెనుదిరిగిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్‌లో శనివారం ఉదయం నుంచి భారీ ఎత్తున ఆపరేషన్‌ను చేపట్టింది హైడ్రా. హైకోర్టుకు చెందిన ఓ లాయర్‌కు చెందిన ఫామ్‌హౌజ్‌తో పాటు ఓ ఆరంతస్తుల భవనం, పలు నిర్మాణాలను కూల్చేసింది కూడా. అయితే కూల్చివేతల నేపథ్యంలో బాధితులు కొందరు అత్యవసరంగా హైకోర్టును ఆశ్రయించగా.. స్టే ఆదేశాలు వచ్చినట్లు సమాచారం అందుతోంది. ఐలాపూర్ పరిధిలో 1,260 ఎకరాల నిజాం, ప్రభుత్వ భూములు ఉన్నాయని.. వీటిలో చాలా వరకు అక్రమ కట్టడాలు వెలిశాయని, మరికొంత భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెబుతూ కూల్చివేతలకు దిగింది హైడ్రా. ఈ క్రమంలో ఘర్షణలు తలెత్తకుండా సుమారు 2,000 మంది హైడ్రా, రెవెన్యూ, పోలీసు సిబ్బందితో కూల్చివేతలను మొదలుపెట్టింది కూడా.

జస్ట్ బ్రేక్ ఇచ్చాం

అయితే హైడ్రా మాత్రం కూల్చివేతలు కొనసాగుతాయని అంటోంది. మేం పేదల ఇళ్ల జోలికి పోవడం లేదు. అక్రమ నిర్మాణాల్లో ఉంటున్నవాళ్లకు 2 గంటల సమయం ఇచ్చాం. ఆ తర్వాత కూల్చివేతలు కొనసాగుతాయి అని అంటోంది. అమీన్‌పూర్ పరిణామాలపై మరికాసేపట్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

సేవ్ ఐలాపూర్ ఫ్లకార్డులతో..

ఐలాపూర్‌లో హైడ్రా కూల్చివేతలకు అనూహ్యంగా స్థానికుల్లో కొందరి నుంచి మద్దతు లభించింది. ఈ ఉదయం నుంచి పలువురు సేవ్ ఐలాపూర్ అంటూ హైడ్రా ఆపరేషన్‌కు మద్దతుగా ఫ్లకార్డులతో ర్యాలీలు నిర్వహించడం గమనార్హం.

## తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్

పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 11( అజయ్ నారగాని -నేటి శుభోదయ) పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని మాజీ ఎమ్మెల్సీ,ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్,జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ చుంచు రమేష్ బాబు, ఆలయ ఏఈఓ జంగం శ్రీనివాసరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా ఆలయ అధికారులు ఆయనను దుశ్శాలువాలతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగు యువత నాయకులు గింజుపల్లి గోపి, పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాడపునేని సత్యంబాబు, తదితరులు పాల్గొన్నరు.

## జ్యోతిబాపూలే ఆశయాలు నేటికీ మార్గదర్శకం

పులిచెర్ల, ఏప్రిల్ 11,(నేటి శుభోదయ) :మహిళల సాధికారత, పీడిత వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని,ఈ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను మన జీవితాల్లో అమలు చేసుకుందామని ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య అన్నారు. పులిచెర్ల మండలం, పులిచెర్ల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రాధా రాణి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ రాధా రాణి మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య మరియు న్యాయం కోసం మార్గదర్శకంగా నిలిచినవారు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గన్నవరంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- నివాళులర్పించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

-సమానత్వం, విద్యా, బడుగు వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయం: ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరం, ఏప్రిల్ 11,( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) సమాజంలో సమానత్వం, విద్యా, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కొనియాడారు. శనివారం గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు శతాబ్దాల క్రితమే పూలే సమానత్వం, విద్య కోసం పోరాడారని, ఆయన ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. పూలే చూపిన దారిలోనే సాగుతూ, స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాతే రాష్ట్రంలో బీసీలకు నిజమైన రాజ్యాధికారం లభించిందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రాజకీయ రంగప్రవేశానికి ముందు వరకు అధికార వ్యవస్థ కొద్ది వర్గాలకే పరిమితమై ఉండేదని, మండల వ్యవస్థను ప్రవేశపెట్టి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని వివరించారు. అంతకుముందు ఉన్న రాజరిక, వంశపారంపర్య రాజకీయాలకు ముగింపు పలికి, సాధారణ ప్రజలు కూడా మంత్రుల స్థాయికి ఎదగగలిగే పరిస్థితులు ఏర్పరిచిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితోనే బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, కూటమి నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, మోదుగుమూడి సత్యనారాయణ, జొన్నలగడ్డ సుధాకర్, కంభంపాటి లక్ష్మి నరసమ్మ, బోడపాటి రవి, మల్లారెడ్డి కిషోర్, జాస్తి శ్రీధర్, తుల్లిమిల్లి ఝాన్సీ, పాలడుగు వెంకట వరప్రసాద్, జాస్తి మురళి, కానూరు శేషు మాధవి, చిమట రవి వర్మ , అన్నే హరి కృష్ణ , మండాది రవీంద్ర, బుస్సే నాగ ప్రసాద్, కొసరాజు సాయిరాం, వలివేటి కిషోర్, మద్దినేని వెంకటేశ్వరరావు, తిరువీధి నరేష్, బుస్సే సరిత, జాస్తి రేణుక , అన్నే ధనలక్ష్మి, కాగితాల నాగరాజు, మణిమాల వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవ పితామహుడు పూలే

-=గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-ప్రజావేదిక కార్యాలయంలో ఘనంగా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకలు

గుడివాడ, ఏప్రిల్ 11( అజయ్ నారగాని - నేటి శుభోదయ) సామాజిక విప్లవ పితామహుడు పూలే అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు మనకు ఎప్పటికీ ఆదర్శప్రాయులన్నారు. గుడివాడ ప్రజా వేదిక (టిడిపి) కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకలు(200)వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు నివాళులు అర్పించి జోహార్ జ్యోతిరావు పూలే అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ పూలే, అంబేద్కర్, ఎన్టీఆర్ లాంటి మహనీయులు చూపిన మార్గంలో నడవడం మన సామాజిక బాధ్యత అన్నారు.కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు పూలే అని కొనియాడారు.సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఆ మహాత్ముని జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రవి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, బిజెపి నాయకులు అంగడాల సతీష్, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి,పంద్రాజు సాంబయ్య, లింగం ప్రసాద్, గుడివాడ జోన్స్ దయానంద్,పులవర్తి డేవిడ్ బాబు , నేరుసు కాశి, లోయ విజయ్, కరిముల్లా, వేశపోగు ఇమ్మానుయేలు,వంగపందు ఆదినారాయణ, యార్లగడ్డ సుధారాణి, సిరిపురపు తులసీరాణి, గొర్ల శ్రీలక్ష్మి, షేక్ జానీ, రెడ్డి షణ్ముఖ,పోట్లూరి కృష్ణారావు, పెద్ది బోయిన లక్ష్మి నరసింహారావు, బాంబే శీను, నిరంజన్, షేక్ సర్కార్ ,ఏసుబాబు, రఫీ,దేవేంద్రుడు ,అంజిరెడ్డి, ఉబ్బల వెంకటేశ్వరరావు, బసవయ్య ,మాదాల సునీత,ప్రభాకర్ రెడ్డి, అందుగుల యేసు పాదం,వల్లభనేని రంగబాబు, నవాబు,ఈశ్వరరావు, కాటూరి శివాజీ, తెలుగు యువత, తెలుగు మహిళా, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.